మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు
# ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 182 వెల - రూ 5:00
Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag. Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad.
సోమవారం 02 సెప్టెంబర్ 2024
ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక

విలేఖరులు కావలెను
ప్రజా మంటలు జాతీయ దినపత్రికలో నిర్భయంగా
వార్తలు, విశ్లేషణలు రాయగల యువకులు విలేఖరులు
చిత్తశుద్ధితో పనిచేయగల వారు,
మీ పూర్వ అనుభవంతో సంప్రదించండి.
వివరాలకు కింది ఫోన్ నం లను సంప్రదించండి.
9989326427, 8103194733.



# ఆంధ్రా,తెలంగాణ మధ్య నిలిచిన రాకపోకలు

- భారీ వరదలకు దెబ్బతిన్న రైల్వే ట్రాక్‌లు..
- పలు రైళ్లు రద్దు.. మరికొన్న దారి మళ్లింపు
- తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు..
- జలాశయాలకు వచ్చి చేరుతున్న వరద

హైదరాబాద్, (ప్రజా మంటలు): ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో రోడ్లన్నీ జలమయమవుతున్నాయి. దీంతో తెలంగాణ-ఏపీ మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. తెలంగాణ -ఏపీ సరిహద్దు రామాపురం వద్ద చిమిర్యాల వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది.కోదాడ నుంచి వరదనీరు దిగువకు భారీగా ప్రవహిస్తోంది. నల్లబండగూడెం వద్ద జాతీయ రహదారిపైకి నీరు చేరింది. దీంతో అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద భారీగా వాహనాలు నిలిచిపోయాయి.ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం ఐతవరం గ్రామం వద్ద జాతీయ రహదారిపై మున్నేరు వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. హైవేపై మోకాళ్ళ లోతులో వరద వస్తుండటంతో వాహనాల రాకపోకలను అధికారులు పూర్తిగా నిలిపివేశారు. విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనాలు రాకుండా పోలీస్ రెవెన్యూ అధికారులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. దీనిలో భాగంగా హైదరాబాద్ వైపు చిలకల్లు టోల్ ప్లాజా వద్ద, విజయవాడ వైపు కీసర టోల్ ప్లాజా వద్ద వాహనాలను నిలిపివేశారు. దీంతో హైవే పూర్తిగా స్తంభించిపోయింది. వరద తగ్గేవరకు హైవేపై ఎవరినీ అనుమతించబోమని నందిగామ ఆర్డీవో రవీందర్‌రావు వెల్లడించారు. సూర్యాపేట జిల్లా నల్లబండగూడెం వద్ద పాలేరు

మిగతా 2లో..

# యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టండి

- అధికారులెవరూ సెలవులు పెట్టొద్దు
- సెలవుపెట్టిన వారు తిరిగి విధుల్లో చేరాలి
- ఎప్పటికప్పుడు వరద పరిస్థితులను సమీక్షించాలి
- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం



హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణలో భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది ఎవరూ సెలవులు పెట్టొద్దని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావుతో కలిసి అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.మున్సిపల్, విద్యుత్, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. వరద ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ సహాయం కోసం చర్యలు చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ అవసరం వచ్చినా అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇవ్వాలని తెలిపారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆదేశించారు. కాంగ్రెస్ కార్యకర్తలు కూడా సహాయక చర్యల్లో పాల్గొనాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.”కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలి. మున్సిపల్, నీటిపారుదల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి. సెలవులు పెట్టిన వారు వెంటనే విధుల్లో చేరాలి. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దు” అని రేవంత్‌రెడ్డి సూచించారు.

## పొలిట్రిక్స్

విగ్రహ 'భూమి' పూజ
తెలంగాణ 'తల్లి' కొరకు,
సచివాలయ ముస్తాబు
శంకుస్థాపన మేరకు !

మార్పులు, చేర్పులు
పరిశీలనలో బృందాలు,
ప్రత్యేక 'ఆకర్ష'ణీయంగా
'దిద్దు'కునే ప్రయత్నాలు !

- న్యాలకంటి నారాయణ
9346200066

# ఢిల్లీ తెలంగాణ భవన్ డిజైన్ల రెడీ!

- ఆర్ అండ్ బీ శాఖకు ఇచ్చిన ఆర్కిటెక్చర్ కంపెనీలు
- త్వరలో డిజైన్లను ఫైనల్ చేయనున్న సీఎం రేవంత్
- ఆధునిక హంగులతో సుమారు రూ.600 కోట్లతో భవన నిర్మాణం
- రెండేళ్లలో పూర్తి చేసేలా సర్కారు ప్రణాళికలు




న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): హస్తినాలో ఆంధ్రప్రదేశ్ విభజన చట్ట ప్రకారం తెలంగాణ భవన్ ను, ఆంధ్రప్రదేశ్ భవన్‌లను గత మార్చిలో డివిజన్ చేశారు. మొత్తం 19.781 ఎకరాల విస్తీర్ణంలో ఏపీకి 11.536 ఎకరాలు, తెలంగాణకు 8.245 ఎకరాలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ మొత్తం ఆస్తి విలువ రూ.9,913.505 కోట్లుగా కేంద్ర హోంశాఖ గతంలోనే ప్రకటించింది. అయితే, తెలంగాణకు వచ్చిన వాటాకు వచ్చిన మూడెకరాల్లో శబరి బ్లాక్ ఉండగా, 5.245 ఎకరాల్లో పటౌడీ హౌస్ ఉంది. ప్రస్తుతం శబరి బ్లాక్ ఉన్న ప్రాంతంలో గవర్నర్, ముఖ్యమంత్రి, రాష్ట్ర క్యాబినెట్ మంత్రులకు విడివిడిగా బ్లాక్‌లు నిర్మించాలని, మిగిలిన 5.245ఎకరాల్లో రాష్ట్ర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులు, అధికారులు వెళ్లినప్పుడు ఉండేలా గదులు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం సమాలోచనలు చేస్తున్నది. కేంద్ర పట్టణ ప్రణాళిక(టౌన్ ప్లానింగ్) నిబంధనల ప్రకారం ఇక్కడ బహుళ అంతస్థులు నిర్మించుకునే వెసులుబాటు ఉన్నది. ఇప్పటికే ఆర్ అండ్ బీ అధికారులు రెండు-మూడు నమూనాలను రూపొందించారు. 24 అంతస్థులతో తెలంగాణ టవర్‌ను నిర్మించనున్నట్టు అధికారులు వెల్లడిస్తున్నారు. ఢిల్లీలో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఈ నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వం ఆర్‌అండ్ బీ

మిగతా 2లో..

# సీఎం రేవంత్‌కు మోదీ,అమిత్‌షా ఫోన్


- వరద పరిస్థితుల ఆరా - అవసరమైతే సాయమందిస్తామని హామీ

హైదరాబాద్, (ప్రజా మంటలు): సీఎం రేవంత్‌రెడ్డి కి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. రాష్ట్రంలో వర్షాలు వరద పరిస్థితులను, జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. పలు జిల్లాల్లో భారీ వర్షం.. వరదతో వాటిల్లిన నష్టాన్ని ప్రధాని దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా, ప్రాణ నష్టం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తక్షణ సహాయక చర్యలను.. తీసుకున్న జాగ్రత్తలను వివరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఖమ్మం జిల్లాలో ఎక్కువ నష్టం సంభవించిందని ప్రధానికి వివరించారు. సీఎం.ప్రాణ నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించినందుకు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రధాని అభినందించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో సేవలు అందించే హెలికాప్టర్లను పంపిస్తామని ప్రధాని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం తరపున అవసరమైన సాయం అందిస్తామన్నారు.

**సీఎం రేవంత్‌కు అమిత్ షా ఫోన్**

రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో కేంద్రహోంమంత్రి అమిత్‌షా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఫోన్ చేశారు. తెలంగాణలో పరిస్థితులపై ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో వరదల తో వాటిల్లిన నష్టాన్ని ముఖ్యమంత్రి వివరించారు. ప్రాణనష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. అవసరమైన తక్షణ సాయం అందిస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం తరపున అవసరమైన వరద సహాయక చర్యలు అందిస్తామని అన్నారు. .కాగా రాష్ట్ర స్థాయి అధికారులు, అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం నేరుగా మాట్లాడి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించారు. అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

## ప్రజా నాడి




## నిర్మల్‌లో మోసపూరితమైన ఆన్లైన్ కాయిన్ వ్యాపారంపై
# కొరడా ఝులిపించిన నిర్మల్ పోలీసులు

- క్రిప్టో కరెన్సీ, బిట్ కాయిన్ పేర్లతో పెట్టుబడి పెట్టిస్తున్న ముఠా అరెస్ట్ - గుట్టు రట్టు చేసిన నిర్మల్ జిల్లా పోలీసులు - అధిక లాభాల పేర ప్రజలను మోసాలకు గురిచేస్తున్న ఆన్ లైన్ పెట్టుబడుల ముఠా సభ్యులా అరెస్ట్ - ఎక్సైజ్ ఎస్ ఐ, ఏ ఆర్ కానిస్టేబుల్ తో సహాయ ఐదుగురి అరెస్ట్ చట్ట వ్యతిరేక పనులు చేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదు -జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల

నిర్మల్ సెప్టెంబర్ 01 (ప్రజా మంటలు): ఇప్పుడున్న టెక్నాలజీతో ప్రజలను ఏదో ఆశ చూపించి మోసాలు చేస్తున్నారు కష్టపడకుండా డబ్బులు సంపాదించాలని దురాశతో కొంత మంది కలిసి ప్రభుత్వ ఉద్యోగాలు చేసే వాళ్ళని, వ్యాపారాలు చేసే వాళ్ళని వారితో పాటు మద్యతరగతి వారిని ఏదో ఆశ చూపి బురిడి కొట్టించి వారందరినీ ఆన్లైన్ కాయిన్ వ్యాపారం గురించి తెలియపరిచి వారితో డబ్బులు కట్టిస్తున్నారు. జిల్లాలో కడెం నుండి ప్రారంబించి ఇలా అన్ని జిల్లాల, ప్రాంతాల ప్రజలను మోసాలు చేయడమే వీరి పని.కొన్ని రోజుల తర్వాత ఈ క్రిప్టో కాయిన్ మోసపూరితమని తెలవడంతో ప్రజలు పోలీసులను ఆశ్రయించారు. నిర్మల్ పోలీస్ మీ పోలీస్ లో బాగంగా ఇట్టి విషయాన్ని జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల ఐపీఎస్ గారు తెలుసుకొని అవినాష్ కుమార్ ఐపిఎస్ గారికి నేతృత్వంలో ప్రత్యేక టీం ఏర్పాటు చేసినారు. అయితే వీరు ప్రత్యేక బృందాలుగా విడిపోయి వారిని పట్టుకోవడం జరిగిందని మొదటగా నావాబ్ పేట కు చెందిణ సళ్ళ రాజ్ కుమార్ ను విచారించగా, మొత్తం నేరం ఒప్పుకుని అన్నీ వివరించారు. తరువాత మూత సభ్యులైన సాయి కిరణ్, కందెలా నరేష్(టీచర్),

మిగతా 2లో..



మొదటి పేజీ తరువాయి

# ఢిల్లీ తెలంగాణ భవన్ డిజైన్లు రెడీ!

అధికారులను నిర్దేశించగా? ఆ మేరకు అధికారులు ఆర్కిటెక్చర్స్ కి చెప్పగా.. నిర్దేశించిన మేరకే డిజైన్లు సిద్ధం చేసినట్టు తెలిసింది. ఈ బిల్డింగుల స్థితి, అధికారులు, సిబ్బంది నివాసగృహాల స్థితిపై పటిష్టంగా నిర్మాణాలు చేపట్టనున్నట్టు తెలిసింది.త్వరలోనే అప్రూవ్ వచ్చే అవకాశంరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో నిర్దేశించిన మేరకే ఆర్కిటెక్చర్స్ డిజైన్లు రూపకల్పన చేసి ఇవ్వగా.. ఆ మేరకు వారు డిజైన్లను తయారు చేసి అధికారులకు అందజేశారు. అయితే, వీటిని సీఎం ఫైనల్ చేయాల్సి ఉంది. గత కొన్ని సీఎం రేవంత్ రెడ్డి బీజీబీజీగా ఉండటంతో అప్రూల్ కాలేదని ఆర్ అండ్ బీ అధికార యంత్రాంగం వెల్లడిస్తున్నది. తొందరలోనే ఈ డిజైన్లను అప్రూవ్ చేసేందుకు సీఎంతో బిల్డింగ్ విభాగ ఉన్నతాధికారులతో సమావేశం ఉంటుందని ఆ శాఖ ఆఫిషీయల్స్ ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం డిజైన్లను అప్రూవ్ చేసిన తర్వాతనే.. తాము టెండరింగ్ ప్రాసెస్, దానికి సంబంధించిన సాంకేతిక అంశాలపై ద్రుష్టి సారించగలుగుతామని ఆర్ అండ్ బీలోని ఓ కీలక అధికారి వెల్లడించారు.

# ఆంధ్రా,తెలంగాణ మధ్య నిలిచిన రాకపోకలు

వాగులో ఆర్టీసీ బస్సు చిక్కుకుపోయింది. బస్సులోని 30 మంది ప్రయాణికులు సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. రహదారులపైకి నీరు చేరుకోవడంతో విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే ఆర్టీసీ బస్సులను అధికారులు నిలిపివేశారు. దీంతో ప్రయాణికులు విజయవాడ బస్టాండ్‌లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సూర్యాపేట జిల్లా నల్లబండగూడెం వద్ద జాతీయ రహదారిపై వరద ప్రవాహం కొనసాగుతోంది. హైదరాబాద్–విజయవాడ మధ్య 5 గంటలుగా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు పాలేరు వాగు విస్తృతంగా ప్రవహిస్తోంది. దీంతో హైదరాబాద్ నుంచి విజయవాడవైపు వెళ్లే వాహనాలను నార్కట్‌పల్లి– అద్దంకి వైపు పోలీసులు దారి మళ్లించారు. సూర్యాపేట నుంచి ఖమ్మం వైపు, కోదాడ నుంచి హుజూర్‌నగర్ మీదుగా గుంటూరువైపు మళ్లించారు. మరోవైపు విజయవాడ నుంచి వచ్చే వాహనాలను అద్దంకి–నార్కట్‌పల్లి వైపు మళ్లించారు. మరో 2 గంటలపాటు ప్రవాహం కొనసాగే అవకాశముందని అధికారులు వెల్లడించారు. పాలేరు వాగు ప్రవాహం తగ్గితే వాహనాల రాకపోకలకు అనుమతిస్తామని పోలీసులు తెలిపారు.

**మరిన్ని రైళ్లు రద్దు.. రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ దారి మళ్లింపు**

భారీ వర్షాలతో ఇప్పటికే 30కి పైగా రైళ్లను రద్దు చేసిన అధికారులు.. తాజాగా మరికొన్ని రైళ్లను రద్దు చేశారు. కాకినాడ నుంచి తిరుపతికి వెళ్లే కాకినాడ పోర్ట్ ఎక్స్‌ప్రెస్‌ను రాజమండ్రిలో నిలిపివేసి, రైలును రద్దు చేశారు. విశాఖపట్నం నుంచి కడప వెళ్లే తిరుమల ఎక్స్‌ప్రెస్‌ను కూడా రద్దు చేశారు. విశాఖపట్నం నుంచి విజయవాడ వస్తున్న రత్నాచల్ ఎక్స్‌ప్రెస్‌ను భీమవరం మీదుగా దారి మళ్లించారు.ట్రాక్‌లు కొట్టుకుపోవడంతో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కాజీపేట, రాయనపాడులో ట్రాక్‌లు తెగిపోవడంతో రైళ్లు నిలిపివేశారు. ఆదివారం, సోమవారం కలిపి మొత్తం 80 రైళ్లు రద్దు చేయగా, మరో 48 రైళ్లను దారి మళ్లించారు. హైదరాబాద్– విజయవాడ రూట్‌లోనే అత్యధిక రైళ్లు రద్దయ్యాయి. మరోవైపు పలు ప్రాంతాలకు వెళ్లే రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి.

**పాలేరు వాగులో దంపతుల గల్లంతు**

భారీ వర్షం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెంలో తీవ్ర విషాదం నింపింది. పాలేరు వాగులో చిక్కుకున్న కుటుంబంలో దంపతులు గల్లంతయ్యారు.ప్రవాహంలో కొట్టుకుపోతున్న మరో యువకుడుని స్థానికులు, పోలీసులు రక్షించారు. పాలేరు అలుగు సమీపంలో ఉన్న సిమెంటు ఇటుకల తయారీ కర్మాగారంలో ఓ కుటుంబం నివసిస్తోంది. పాలేరు జలాశయానికి ఆదివారం తెల్లవారుజాము నుంచి వరద పోటెత్తడంతో షేక్ యాకుబ్, భార్య సైదాబి, కుమారుడు షరీఫ్ వరదల్లో చిక్కుకుపోయారు. వరద ఉద్ధృతి పెరగడంతో ప్రవాహంలో గల్లంతయ్యారు. కొట్టుకుపోతున్న షరీఫ్‌ను స్థానికులు, పోలీసులు కాపాడారు. దంపతుల కోసం గాలింపు కొనసాగుతోంది.

**జలాశయాలకు వచ్చి చేరుతున్న వరద**

ఇంటర్నెట్ డెస్క్: తెలంగాణ వ్యాప్తంగా పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. దాదాపు అన్ని జిల్లాల్లో కుండపోత వర్షం కురిసింది. శనివారం రాత్రి 8.30 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు వర్షపాతం వివరాలను తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ (టీజీడీపీఎస్) వెల్లడించింది.అత్యధికంగా సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో 299.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో 298.0మి.మీ, సూర్యాపేట జిల్లా చిలుకూరులో 297.8మి.మీ వర్షపాతం నమోదైనట్లు టీజీడీపీఎస్ తెలిపింది.ఉమ్మడి వరంగల్ జిల్లాలో చిన్నగూడూరు 42.85, నెల్లికుదురులో 41.65, పెద్దనాగారం 40.28, కొమ్మల వంచలో 38.93, దంతాలపల్లి 33.25, మల్యాలలో 33, మరిపెడ 32.4, లక్కవరంలో 31.98, కేసముద్రం 29.8, ఆమన్‌గల్ 28, మహబూబాబాద్‌లో 27.25 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రెడ్లవాడలో 43.55, కల్లెడలో 27.88 సెంటీమీటర్లు వర్షపాతం నమోదైంది.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. నగరంలో పలు కాలనీలు జలమయమయ్యాయి. ఓ ప్రైవేటు పాఠశాల ప్రాంగణంలోకి భారీగా వరదనీరు చేరి పాఠశాల బస్సులు నీటమునిగాయి. పాలేరు జలాశయానికి వరద పోటెత్తింది. జలాశయంలోకి 40 వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. భారీ వర్షంతో వనపర్తి జిల్లాలో సరళ సాగర్‌కు వరద పోటెత్తింది. పలు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి.

# నిర్మల్‌లో మోసపూరితమైన ఆన్లైన్ కాయిన్ వ్యాపారంపై కొరడా ఝులిపించిన నిర్మల్ పోలీసులు



నిర్మల్ కు చెందిన గంగాధర్, ఎక్సైజ్ ఎస్ ఐ గంగాధర్, ఏ ఆర్ కానిస్టేబుల్ మహేష్ లను తీసుకవచ్చి విచారణ చేయగా మొత్తం వివరాలు తెలిపారని పోలీసులు తెలిపారు. సల్ల రాజ్ కుమార్ చెప్పిన వివరాల ప్రకారం ఉయినట క్వీన్, ఉ బీట్ క్వీన్ అనే ఆన్లైన్ వ్యాపారంలో పెట్టుబడి పెట్టండి మీకు డాలర్ల రూపంలో మీకు వస్తాయి లేకుంటే మాది పూచీకత్తు అంటూ మరియు 500 రోజులలో (ఏడాదిన్నర) 5 నుండి 10 రెట్లు పెంచుకునే అవకాశం ! కనీస కొనుగోలు :- 50%వి% (5,000/-). గరిష్ట కొనుగోలు :- 10,000%వి% (10 లక్షలు). నాన్ వర్కింగ్ ఇన్ కం :- స్టేకింగ్ బోనస్ రోజుకు 0.5% అంటే నెలకు 15% (500 రోజులు). వర్కింగ్ ఇన్ కం :- రిఫరల్ బోనస్ 1% - 100%. లెవెల్ బోనస్ 1 - 50 లెవెల్స్. లీడర్ షిప్ బోనస్ :- 1లి - 7లి 10 %జ=%. ఇది కంపెనీ కాదు. ఉద్యోగం కాదు. వ్యాపారం కాదు. పెట్టుబడి కాదు.మీరు ఎంత మందిని జాయిన్ చెపిస్తే మీకు అంతా లాభాలు వస్తుందని పెద్ద పెద్ద ఆశలు చూపించి వారందరిని మభ్యపెట్టి ఇట్టి వ్యాపారంలో చాలా మంది ఉద్యోగస్తుల్ని చిన్న, మధ్య తరగతి వారిచే పెట్టుబడి పెట్టించి నెలకి కొంత సొమ్ము వారికి చెల్లిస్తూ విస్తరించారు. ఇట్టి వ్యాపారానికి ఎటువంటి గుర్తింపు లేదు. బాధితులపై ఈ పథకం ప్రభావం తీవ్రంగా ఉంది. అమాయకుల నుంచి వసూలు చేసిన సొమ్ము దుర్వినియోగం అవుతోంది,అక్రమార్కులు చేసిన తప్పుడు వాగ్దానాలను నమ్మి ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ వ్యాపారం వెబ్ పోర్టల్ పనిచేయకపోతే ముందుగా జాయిన్ అయిన వారు లభ్యపడతారని కానీ ఎక్కువ శాతం కొత్తగా పెట్టుబడి పెట్టినవారు నష్టపోతున్నారు. ముందుగా జాయిన్ అయిన వారికి మాత్రమే ప్రయోజనం చేకూర్చేలా ఈ వ్యాపారం రూపొందించబడింది.


వీరు మొదటగా ఒకరిని జాయిన్ చేపించిన తర్వాత ఇంకొకరితో ఒత్తిడి తీసుకవస్తారు. మళ్లీ కొత్త వారిని జాయిన్ చేపిస్తారు. వీళ్లను సళ్ళ రాజ్ కుమార్ మెటా మసక లో ఖాతాను సృష్టించి, మరియు ఆ తర్వాత యు బీట్ క్రిప్టోలో ఖాతాను తెరిచాడు. ప్రారంభ పెట్టుబడి 500 రోజుల వరకు లాక్ చేయబడిందని, ఆ తర్వాత పెట్టుబడి పెట్టిన డబ్బు రెట్టింపు అవుతుందని చెబుతాడు. అయితే, అతను కనీసం %వి%3,000 (సుమారు ?2,52,000) పెట్టుబడితో ఐదుగురిని చేర్చినట్లయితే, అతను నిర్ణీత కమీషన్ రేటుతో రోజువారీ ఆదాయాన్ని పొందడం పొందుతారు. ఇదే కాక ఇంకొక బిజినెస్ లో కొత్త చేరికలు గొలుసు కట్టులో గొలుసు పెరిగే కొద్దీ, కమీషన్ కూడా పెరుగుతుంది, పెట్టుబడి పెట్టిన డబ్బు విలువ మూడు రెట్లు పెరుగుతుందని వాగ్దానం చేస్తారు. లాభదాయకమైన ఒప్పందాలను అందించడం మరియు తప్పుడు వాగ్దానాలు చేయడం ద్వారా ఒక వ్యక్తిని స్కీమ్‌లో చేర్చవచ్చని సళ్ళ రాజ్ కుమార్ వాళ్లని నమ్మిస్తాడు. నిర్మల్ జిల్లాలో యుబీట్ అనే కరెన్సీ నెట్వర్క్ తో పాటు ఇతర వ్యక్తులను ఈ పథకానికి జాయిన్ చేస్తున్నట్లు తెలిపాడు. దీనికంతా ఇతను బాధ్యత వహించినట్లు విచారణలో అంగీకరించాడు. ఇతను సాయి కిరణ్ ని గుర్తించి యుబీట్ నెట్ వర్క్ ను విస్తరించడంలో సాయికృష్ణ తో పాటు నరేష్, మహేష్, మరియు గంగాధర్ కీలకంగా ఉన్నారు, వీరందరూ ఒకరి తరువాత ఒకరు వ్యాపారంలో చేరారు, తప్పుడు వాగ్దానాలతో వ్యక్తులను చేర్పించారు మరియు వారి డబ్బును ఎలా మోసం చేసారు అనే వివరాలను వివరించారు. 1 లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే 0.5% అంటే 500 రూపాయలు ఇస్తానని చెప్పి అమాయక ప్రజలను నమ్మించి, యు బీట్, క్రీ ప్టో కరెన్సీ, లో పెట్టుబడి పెట్టమని నమ్మించి సళ్ళ రాజ్ కుమార్ మరియు మహేష్, గంగాధర్‌తో కలిసి గతంలో స్కూల్‌మేట్ అయిన సాయి కృష్ణతో కుట్ర పన్నారని ఇతను ఒప్పుకున్నాడు.

డబ్బు సంపాదించడం కోసం మరికొంతమంది అమాయక వ్యక్తులతో వాట్స్ ఆప్ గ్రూప్‌ని సృష్టించారు. ఈ సమాచారాన్ని గ్రూప్ లో చెరవేస్తూ అందరికీ ఆశ చూపిస్తూ చాలా పెద్ద ఎత్తున ప్రజలందరిని మోసం చేసి జాయిన్ చేపిస్తారు. ఇప్పటికైనా జిల్లా వాసులు ఇలాంటి మోసపూరితమైన బిజినెస్ లకు మీరు కష్టపడి సంపాదించిన డబ్బులు ఇలాంటి ఆన్లైన్ బిజినెస్ లకు పెట్టుకోవద్దని, మీ కుటుంబాలను రోడ్డు పాలు చేసుకోవద్దని, ఇలాంటివారు మళ్లీ ఎవరైనా వస్తే మాకు సమాచారం తెలపండి అని జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు..

ఇట్టి కేసుని విచారించటంలో చక్కటి ప్రతిభ చూపించినటువంటి అవినాష్ కుమార్ ఐపీఎస్ ఏఎస్పీ గారిని మరియు డిఎస్పి గంగారెడ్డి, నిర్మల్ వారితోపాటు నిర్మల్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, నిర్మల్ రూరల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ , ఎస్సైలు సాయి కృష్ణ, ఎం రవి, రవీందర్ మరియు కానిస్టేబుల్ తిరుపతి , గణేష్, శోకత్, సతీష్ లను ఎస్పీ గారు ప్రశంసించారు.

## అదృశ్యమైన హెలికాప్టర్ కథ విషాదాంతం

**- 22 మంది మృతి!**



మాస్కో (ప్రజా మంటలు): రష్యా తూర్పు ప్రాంతంలో 22 మందితో ప్రయాణిస్తూ.. అదృశ్యమైన హెలికాప్టర్ కథ విషాదాంతమైంది. అది కూలిపోయినట్లు అధికారులు ప్రకటించారు. చివరిసారి సంకేతాలు వచ్చిన ప్రాంతానికి సమీపంలో 900 మీటర్ల ఎత్తైన ప్రదేశంలో హెలికాప్టర్ శకలాలను గుర్తించినట్లు వెల్లడించారు. అందరూ చనిపోయినట్లు భావిస్తున్నామని, ఇప్పటివరకు 17 మంది మృతదేహాలు వెలికితీసినట్లు తెలిపారు. మిగతా ఐదుగురి కోసం అన్వేషణ కొనసాగుతున్నట్లు చెప్పారు.ఎంఐ-8 శ్రేణికి చెందిన ఈ హెలికాప్టర్.. ముగ్గురు సిబ్బంది, 19 ప్రయాణికులతో కమ్‌చత్కా ద్వీపకల్పంలోని వచ్కజెట్స్ అగ్ని పర్వతం సమీపం నుంచి బయల్దేరింది. కానీ, గమ్యస్థానానికి చేరలేదు. ఈ విషయాన్ని రష్యా ఫెడరల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్టు ఏజెన్సీ కూడా ధ్రువీకరించింది. వచ్కజెట్స్ సమీపంలో రాడార్ నుంచి మాయమైంది. ఈ క్రమంలోనే గాలింపు చర్యల కోసం సహాయక సిబ్బంది రంగంలోకి దిగారు. తాజాగా కూలిపోయిన హెలికాప్టర్ శకలాలను గుర్తించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులే ప్రమాదానికి కారణమైనట్లు అంచనా వేస్తున్నారు.ఈ డబుల్ ఇంజిన్ హెలికాప్టర్‌ను 1960ల్లో రూపొందించారు. దీన్ని రష్యాతోపాటు చుట్టు పక్కల దేశాల్లో అత్యధికంగా వినియోగిస్తుంటారు. ఈ ఏడాది ఆగస్టులో కూడా కమ్‌చత్కాలో ఇటువంటి హెలికాప్టరే 16 మంది ప్రయాణికులతో కుప్పకూలిపోయింది.

## భారీ వర్షాలకు 9 మంది మృతి

- ఇద్దరు గల్లంతు.. వరదలో చిక్కుకున్న పలువురు
- అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దు
- అధికారులు అన్ని వేళలా సిద్ధంగా ఉండాలి:మంత్రి పొంగులేటి
- బాధితులను కాపాడేందుకు హెలికాప్టర్లు: మంత్రి తుమ్మల



హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణలో వర్షాలు భారీగా కురుస్తున్నాయి. భారీ వర్షాలు, వరదల కారణంగా ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట వరకు రాష్ట్రంలో 9 మంది మృతి చెందినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు.భారీ వర్షాలకు మున్నేరు వాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో ఖమ్మంలోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. పలు ఆపార్ట్‌మెంట్‌లలోని సెల్లార్లు వరద నీటితో నిండాయి. రహదారులన్నీ చెరువులను తలపిస్తున్నాయి. భారీగా ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఏపీ, తెలంగాణ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షాల నేపథ్యంలో సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది.ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెంలో పాలేరు వాగులో దంపతులు గల్లంతయ్యారు. మున్నేరు వరద బాధితులను కాపాడేందుకు హెలికాప్టర్లను ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. విశాఖలోని నేవీ అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. ఖమ్మం నగరానికి రెండు నేవీ హెలికాప్టర్లు పంపించాలని కోరారు. కోదాడలో అగ్నిమాపక, విపత్తు నిర్వహణ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. ఇళ్లలో చిక్కుకున్న వారిని బోట్లలో సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

## నేడు విద్యాసంస్థలకు సెలవు


హైదరాబాద్, (ప్రజా మంటలు): భారీ వర్షాల నేపథ్యంలో తెలంగాణలో నేడు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించింది. సోమవారం సాయంత్రం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పలుచోట్ల రహదారులపై భారీగా వరద ప్రవహిస్తోందని చెప్పారు. వరద ఉన్నచోట ఎవరూ రోడ్డు దాటేందుకు ప్రయత్నించవద్దని సూచించారు. అత్యవసరం అయితే తప్ప ప్రజలెవరూ బయటికి రావొద్దని మంత్రి సూచించారు.

## న్యాయాన్ని రక్షించాల్సిన బాధ్యత న్యాయమూర్తులందరిపై ఉంది

- కోర్టుల్లో 'వాయిదాల సంస్కృతి' మారాలి
- రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ,(ప్రజా మంటలు): సత్వర న్యాయం అందించాలంటే కోర్టుల్లో వాయిదాల సంస్కృతి మారాల్సిన అవసరం ఉందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. పెండింగు కేసులు భారీ స్థాయిలో పెరిగిపోవడం అతిపెద్ద సవాల్ అన్నారు.జిల్లా న్యాయవ్యవస్థ జాతీయ సదస్సులో ప్రసంగించిన ఆమె.. న్యాయాన్ని రక్షించాల్సిన బాధ్యత దేశంలోని న్యాయమూర్తులందరిపై ఉందన్నారు. "కోర్టులకు హాజరు కావడమనేది సామాన్యులపై ఒత్తిడి పెంచుతుంది. కోర్టుల్లో వాయిదాల పద్ధతిని మార్చేందుకు అన్ని విధాలా కృషి చేయాలి. న్యాయాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉంది" అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. న్యాయవ్యవస్థలో మహిళా అధికారుల సంఖ్య పెరగడంపై సంతోషం వ్యక్తం చేశారు.భారత్ మండపంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌లు హాజరయ్యారు. మరోవైపు ముందురోజు ఇదే సదస్సులో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ.. మహిళలపై జరిగే నేరాల్లో బాధితులకు సత్వరం న్యాయం లభించాలని, అప్పుడే వారికి భద్రతపై భరోసా లభిస్తుందని ఉద్ఘాటించారు. ఈ క్రమంలోనే 2019లో ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల పథకాన్ని తీసుకువచ్చామని ప్రధాని మోదీ గుర్తుచేశారు.

# వరదను వృథా చెయ్యొద్దు



- భవిష్యత్తు అవసరాలకు నీటిని వినియోగించుకోవాలి
- ప్రాజెక్టుల పరిధిలోని రిజర్వాయర్లు,చెరువులు కుంటల్లో నిల్వ చేయాలి
- నీటిపారుదల అధికారులను ఆదేశించిన మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, (ప్రజా మంటలు):భారీ వర్షాలతో వచ్చిన వరద నీటిని వృథా చేయకుండా భవిష్యత్తు అవసరాల కు వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుల పరిధిలోని రిజర్వాయర్లు, చెరువులు కుంటల్లో నీటిని నిల్వ చేయాలని సూచించారు.ఎగువన కురిసిన వర్షాలతో పాటు కడెం నుంచి వస్తున్న వరద తో పెద్దపల్లి జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండింది. ఎల్లంపల్లి గేట్లు ఎత్తి నీటిని గోదావరి లోకి వదులుతున్నారు. మరోవైపు ఎల్లంపల్లి కి వచ్చిన వరద నీటిని వీలైనంత మేరకు లిఫ్ట్ చేయాలని, రోజుకు ఒక టీఎంసీ తగ్గకుండా డ్రా చేయాలని ఆదేశించారు. నంది, గాయత్రి పంప్ హౌస్ ల ద్వారా లిఫ్ట్ చేసి రిజర్వాయర్లు నింపాలని ముఖ్యమంత్రి సూచించారు. మిడ్ మానేరు, లోయర్ మానేరు డ్యామ్‌తో పాటు రంగనాయక్ సాగర్, మల్లన్న సాగర్ వరకు జలాశయాల్లోకి ఏకధాటిగా నీటిని లిఫ్ట్ చేయాలని ఆదేశించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు సామర్థ్యం 20 టీఎంసీలు కాగా ప్రస్తుతం 18.45 టీఎంసీల నీటి నిల్వ ఉంది. కడెం ప్రాజెక్టు నుంచి ప్రవాహం ఉద్ధృతంగా వస్తుండటంతో నంది, గాయత్రి పంప్ హౌస్ ల ద్వారా మిడ్ మానేరుకు నీటిని తరలిస్తున్నారు.మిడ్‌మానేరు ప్రాజెక్టు సామర్థ్యం 27 టీఎంసీలు కాగా ప్రస్తుతం 15 టీఎంసీలు ఉంది. అక్కడి నుంచి 14 వేల క్యూసెక్కుల కు పైగా లోయర్ మానేరు డ్యామ్‌కు, మరో 6400 క్యూసెక్కులు అన్నపూర్ణ రిజర్వాయర్ ద్వారా రంగనాయక్ సాగర్‌కు తరలిస్తున్నారు.అటు రంగ నాయక సాగర్ నుంచి నీటిని పంపింగ్ చేసి మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నింపాలని.. అక్కడి నుంచి సింగూర్ ప్రాజెక్ట్, నిజాంసాగర్ ప్రాజెక్ట్ వరకు నీటిని తరలించాలని ఆదేశించారు. మల్లన్నసాగర్ ఫుల్ కెపాసిటీ 50 టీఎంసీ లు . ప్రస్తుతం 11.43 టీఎంసీ ల నిల్వ ఉంది. కొండ పోచమ్మ సాగర్ లో 15 టీఎంసీ ల కెపాసిటీ ఉండగా 7.91 టీఎంసీ నీళ్లున్నాయి.కేంద్ర జల సంఘం మార్గదర్శకాల ప్రకారం మల్లన్నసాగర్,కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్లలో సాధ్యమైనంత వరకు నీటిని నిల్వ చేయాలని చెప్పారు.మల్లన్నసాగర్ లో గరిష్ఠంగా 18 నుంచి 20 టీఎంసీ లు, కొండపోచమ్మ సాగర్ లో 10 టీఎంసీ లు నిల్వ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అన్ని ముందు జాగ్రత్తలు పాటించాలని అప్రమత్తం చేశారు.కొండపోచమ్మ సాగర్ నుంచి హల్దీ వాగు ద్వారా నిజాంసాగర్ ప్రాజెక్టుకు నీటిని తరలించాలని చెప్పారు.

# భారీ వర్షానికి ఇల్లు నేలమట్టం



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 01 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పూర్తిగా ఇల్లు నేలమట్టం అయింది. వివరాల్లోకి వెళితే ఎల్కతుర్తి మండలంలోని ఇందిరానగర్ గ్రామంలో అంబాల మొగిలి అనే వ్యవసాయ కూలీ ఇల్లు పూర్తిగా నేలమట్టం అయ్యి కుటుంబం మొత్తము రోడ్డు మీద పడే పరిస్థితి ఏర్పడింది. తక్షణమే రెవెన్యూ అధికారులు స్పందించి కూలిపోయిన ఇల్లును పరిశీలించి వారి కుటుంబ సభ్యులను సురక్షిత ప్రాంతానికి తరలించారు. ప్రభుత్వం త్వరగా స్పందించి తక్షణ సాయంకాలం అందించాలని అతి తొందరలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి వారి పేదరికం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

# అక్రమ నిర్మాణాలపై మంథని మునిసిపల్ అధికారుల కొరడా



**మంథని సెప్టెంబర్ 01 (ప్రజామంటలు):** పట్టణంలోని బస్టాండ్ ఏరియా నుండి శ్రీపాద చౌరస్తా వరకు ఈరోజు తెల్లవారుజాము నుంచి అనేక నాటకీయ పరిణామాల మధ్య అక్రమ కట్టడాలను మంథని మునిసిపల్ కమిషనర్ జి. మల్లికార్జున స్వామి పర్యవేక్షణలో కూల్చివేతల పర్వం కొనసాగింది.మునిసిపల్ సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్డుకి ఆక్రమించుకొని ఉన్న ఫ్లెక్సీలు, నేమ్స్ బోర్డ్, హెూటల్, ఫ్రూట్ షాప్ ల ముందు నిర్మించిన పందిళ్లను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. రోడ్డుకు ఇరువైపులా షాపుల ముందు పందిళ్లు వేయడంతో రోడ్లపై నడిచే వాహన దారులకు రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున దీంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని, ముందు జాగ్రత్తగా ఈ అక్రమ కట్టడాలను మున్సిపల్ అధికారులు తొలగించినట్లు తెలుస్తోంది.

# జనగామ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**జనగామ సెప్టెంబర్ 01 (ప్రజామంటలు):** వాసవి క్లబ్ ఆఫ్ లింగాల గణపురం,లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ డైమండ్స్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని జోన్ చైర్మన్ గట్టు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు దాదాపు 50 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సాయంత్రం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ దారం అశోక్, సెక్రటరీ మెతుకు అనంత రాములు, ట్రెజరర్ బెల్లీ శ్రీధర్, క్లబ్ వైస్ ప్రెసిడెంట్ గోడిశాల శివరామకృష్ణ, మండల సభ్యులు దేవునూరి రమణ, లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ ప్రెసిడెంట్ లయన్ గోడిశాల శివరామకృష్ణ, ప్రధాన కార్యదర్శి లయన్ కందుకూరు నాగరాజు కోశాధికారి లయన్ పార్శు సిద్దయ్య సభ్యులందరూ పాల్గొన్నారు.

# పద్మశాలి సూరారం గ్రామశాఖ అధ్యక్షులుగా దాసరి రాజయ్య



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 01 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం లోని సూరారం గ్రామంలో పద్మశాలి కులస్తుల ఆధ్వర్యంలో కుల సంఘం పెద్దమనిషిని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఏకగ్రీవ ఎన్నికలో దాసరి రాజయ్య తండ్రి ఐలయ్య ఉపాధ్యక్షులుగా వేముల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వేముల రవీందర్ తండ్రి రాయమల్లు గౌరవ అధ్యక్షులుగా బిట్ల లింగయ్య కార్యవర్గ సభ్యులుగా గుండేటి సతీష్. గడ్డం శేఖర్, కొండ రాములు, వడ్డేపల్లి మురళి, వేముల పెద్ద మొగిలి, బిట్ల రవీందర్, ఎలగొండ రాజేందర్, వడ్డేపల్లి వెంకటేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అధ్యక్షులు రాజయ్య మాట్లాడుతూ.... పద్మశాలి కులస్తులకు అండగా ఉంటాను నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల సమ్మయ్య, గుండేటి రమేష్, బిట్ల రాజు, గుండేటి లక్ష్మీనారాయణ, వేముల శివకుమార్, ఎలగొండ సుమన్, దాసరి మధుసూదన్, వేముల శ్రీనివాస్, గుండేటి మనోజ్ కుమార్, వేముల నగేష్, రమేష్, గణేష్, తిరుపతి మరియు కులస్తులు పాల్గొన్నారు.

# పెద్ద చెరువులో నీళ్లు నిల్వ ఉండేలా మత్తడి ఎత్తు పెంచాలి

## గతంలో చెరువులో నీళ్లు నిలువకుండా మత్తడి నిర్మాణం చేపట్టారు

## గత రెండు రోజుల వర్షాలకు చెరువు నిండింది



**జమ్మికుంట సెప్టెంబర్ 01 (ప్రజామంటలు):** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకి మడిపల్లి పెద్ద చెరువు నిండుకుండలా తలపిస్తున్నది. చెరువు కింద సాగు చేస్తున్న రైతులు సంబరపడిపోతున్నారు. కానీ రైతుల సంబరం రెండు మూడు రోజులు మాత్రమే! ఎందుకంటే గత ప్రభుత్వ కాలంలో చెరువులో నీ ళ్లు నిలవకుండా ఉండేందుకు పూర్తిస్థాయిలో మత్తడి ని క్రిందికి నిర్మించారు. దీని ద్వారా చెరువులో ఉన్నటువంటి నీళ్లు పడ్డ చుక్క పడ్డట్లే మత్తడి ద్వారా బయటికి వెళుతున్నాయి. చివరికి మిగిలేది అక్కడ ఏమీ ఉండదు . చెరువు కింద ఉన్న రైతులు మత్తడి నిర్మాణం ఎత్తు పెంచాలని చెరువులో నిత్యం నీళ్లు జలకల లాడేలా ఉండాలని రైతులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇట్టి విషయం పైన మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేక మల్ల అశోక్ చెరువును పరిశీలించి చెరువులో నీళ్లు నిలువ ఉండేలా పై అధికారులతో మాట్లాడి చెరువుకు నిర్మించిన మత్తడి ఎత్తు పెంచేలా చర్యలు తీసుకుంటామని చెరువు ఎప్పుడూ ఫుల్ ట్యాంక్ లెవెల్ (ఎఫ్.టీ.ఎల్) ఉండేలా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా



**మెట్ పల్లి సెప్టెంబర్ 01 (ప్రజామంటలు):** రానున్న మూడు రోజులు అతి భారీ వర్షాలు ప్రస్తుతం కురుస్తున్న వర్షాల దృష్ట్యా నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ప్రజలను కోరారు. వాగులు పొంగిపొర్లి చెరువులు కుంటలు నిండుకుండలాగా ఉన్నాయి కావున ప్రమాదకరంగా ఉన్న చెరువులు, కుంటల వద్దకు పిల్లలు,యువత, జాలర్లు సెల్ఫీ. కొరకు, చేపలు పట్టడానికి గోదావరి, వాగులు చెరువుల వైపు వెళ్ళొద్దు అని కోరారు. వర్షానికి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి మట్టి ఇండ్లు కూలిపోయే అవకాశం ఉంటుందని అందులో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల దృష్ట్యా కరెంటు స్తంభాల దగ్గరకు ఎవరు వెళ్లకూడదని కోరారు.

# ఎల్కతుర్తి మండల ప్రజలకు భారీ వర్ష సూచన

## ప్రతి కుటుంబ సభ్యులకు విజ్ఞప్తి



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 01 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం ప్రజలకు, ప్రతి కుటుంబ సభ్యులకు విజ్ఞప్తి. భారీ వర్షాలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించుట కొరకు పిల్లలు వృద్ధులు జారి పడకుండా కాళ్లు చేతులు విరగకుండా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా కుటుంబ సభ్యులంతా జాగ్రత్తలు పాటించి వారి వారి ఇంటి నివాసాలలో ఉంటూ బయటకు వెళ్లకుండా పరిసరాల ప్రజలు అందరూ జాగ్రత్తగా ఉండేలా ప్రతి వారి తోడుబాటు ఈ వర్షాలలో ఒకరికి ఒకరు సహాయ సహకారిగా ఉంటూ భారీ వర్షాలకు వాతావరణ శాఖ చేసే ప్రతి సూచనలను ప్రతి ఒక్కరు పాటించేలాగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాం. శనిగరపు వెంకటేష్ ఎల్కతుర్తి బూతు కమిటీ 296 ఇంచార్జ్ & జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి, జనగాం లక్ష్మీనారాయణ గౌడ్, ఎల్కతుర్తి మండల గొడిశాల నరేష్ గౌడ్. ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు వైఎస్ఆర్ గొడిశాల రాజయ్య గౌడ్, ఎల్కతుర్తి 297బూత్ కమిటీ ఇన్చార్జ్ & మాజి జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శీలం అనిల్ కుమార్, కాంగ్రెస్ ఎల్కతుర్తి గ్రామశాఖ అధ్యక్షులు మాజీ జిల్లా కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ పాక రమేష్, ఎల్కతుర్తి 299బూత్ కమిటీ ఇంచార్జ్ & మాజి కాంగ్రెస్ ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు గూడేల్లి నవీన్ కుమార్, ఎల్కతుర్తి 297 బూత్ కమిటీ ఇంచార్జ్ ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మాజి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోరుతున్నారు.

# ఆపదలో ఆపన్న హస్తం గాదె ప్రభాకర్ అన్న..!

## గండ్రపల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షులు గాదె ప్రభాకర్ పటేల్



జమ్మికుంట సెప్టెంబర్ 01 (ప్రజామంటలు): జమ్మికుంట మండలం లోని గండ్రపల్లి గ్రామంలో ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ తన వంతు సహకారం అందిస్తున్న గాదె ప్రభాకర్ పటేల్ తన స్వగ్రామంలో కీ.శే. కటకం మల్లయ్య అకాల మరణం చెందిందని తెలవగానే హుటాహుటిన గ్రామానికి చేరుకొని తనవంతుగా కుటుంబానికి 25 కిలోల బియ్యం మరియు పుల్లయ్య అచ్యుత్ రావు నగదు 2000 రూపాయలు బాధ్యత కుటుంబానికి పెద్ద కుమారుడైన కటకం లక్ష్మయ్య కి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భం గా విషయం తెలుసుకున్న గ్రామస్తులు గ్రామంలో జరిగే ప్రతీ కార్యక్రమంలో తన వంతు సేవలందిస్తున్న గాదె ప్రభాకర్ పటేల్ ని అభినందిస్తూ ఆ దేవుడు ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని ఆనందం వ్యక్తం చేశారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన తంగళ్ళపల్లి రమేష్





**ఎల్కతుర్తి సెప్టెంబర్ 01 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలోని కొద్దిరోజుల క్రితం చనిపోయిన పంజాల వీరయ్య వారి కుమారుడైన పంజాల సేటారిని పరామర్శించి మరణించిన పంజాల వీరయ్య చిత్రపటానికి పుష్పాంజలు ఘటించి సంతాప వ్యక్తం చేశారు పొన్నం యువసేన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పంజాల వీరయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాను అని ప్రతి విషయంలో పొన్నం యువసేన ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ముష్క శ్రీనివాస్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిర్ర సుదర్శన్, ఆరెపల్లి రమేష్, మాజీ ఉపసర్పంచ్ ఆరెపల్లి సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెంద్యాల దేవదానం, ఆరెపల్లి ఎల్లయ్య, పంజాల పాండు బాబు, పెంద్యాల కృష్ణాకర్, పెంద్యాల సామేలు, భాస్కర్, పంజాల స్వామి, కనకయ్య రమేష్, తిరుపతి, సమ్మయ్య, యూత్ నాయకులు అభిలాష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వేదవిధ్యా సామ్రాట్ అవార్డు పొందిన శ్రీ సత్యాచారి

## సత్కరించిన మాజీ ఎంపీటీసీ గోవిందల లావణ్య-జలపతి



**గొల్లపల్లి సెప్టెంబర్ 01 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామనికి చెందిన శ్రీ సత్యాచారి ఆంధ్రప్రదేశ్ బుక్ ఆఫ్ రికార్డ్ తెగులు సాంస్కృతి సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో వేదవిద్య సామ్రాట్ అవార్డు పొందిన సందర్భంగా మాజీ ఎంపీటీసీ గోవిందల లావణ్య–జలపతిగారు శ్రీ సత్యాచారి సత్కరించారు. ఈ సందర్భంగా గోవిందల జలపతి మాట్లాడుతూ మారు మూల పల్లెలో పుట్టి ఇంత గొప్ప ఘనత సాదించడం మాకు మా ఊరికి చాలా గర్వకారణం అన్నారు. విద్య అనేది వ్యక్తి ఎదుగుదలకు కీలక భూమిక పోషిస్తుంది. ఎన్నో ఒడిదుడుకుల మధ్య ఉన్నత విద్యను అభ్యసించి శ్రీ సత్యాచారి ఈ స్థాయికి చేరారని. గుర్తు చేశారు. పిల్లలకి విద్యనే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. అప్పుడే పిల్లలు ఉన్నత శిఖరాలను అధిరోహించ గలరు అన్నారు. అలాగే శ్రీ సత్య చారి ఇంకా ఎంతోమంది వేద విద్యార్థులకు సేవలు అందించాలని సనాతన ధర్మం కోసం కృషి చేయాలని ఆశిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో గడప రమేష్, ఎనగందుల కుమార్, జుట్టు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# సిపియస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

## సి.పి.యస్ వద్దు, ఓ.పి.యస్. ముద్దు




**మల్లాపూర్ సెప్టెంబర్ 01 (ప్రజామంటలు):** పెన్షన్ విద్రోహ దినం జగిత్యాల జిల్లా కేంద్రం నిరసనలో టీ.జీ.యు.యస్ .జిల్లా అధ్యక్షులు నునవాత్ రాజు ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసి ఆద్వర్యంలో సెప్టెంబర్ -1 పెన్షన్ విద్రోహక దినం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో మినిస్టేడియం నుండి తహశీల్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు నల్లబ్యాడ్జీలు ధరించి సి.పి.యస్ వద్దు, ఓ.పి.యస్. ముద్దు అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి పాల్గొని ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంఘీభావం తెలియజేసారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టీ. జీ. యు. యస్. జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు మాట్లాడుతూ ఉద్యోగ,ఉపాధ్యాయుల పాలిటి శాపం గా మారిన సి.పి.యస్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, పెన్షన్ ఉద్యోగుల హక్కు అని బిక్ష కాదని అన్నారు. పాత పెన్షన్ తోనే ఉద్యోగులకు సంపూర్ణ బధ్రత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టి.జీ.యు. యస్ జిల్లా శాఖ అధ్యక్షులు నూనావత్ రాజు,ప్రధాన కార్యదర్శి జరుపుల గోవింద్, ఆర్.యు.పి.పి. జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్, గెజిటెడ్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు గంగుల సంతోష్ కుమార్, టీ యన్.జీ.ఓ జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్, ప్రధాన కార్యదర్శి వఖీల్, పి.ఆర్.టి.యు జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి, బోయినిపెల్లి ఆనందరావు, ఎల్.ఎఫ్.ఎల్ జిల్లా బాధ్యులు కొగుల రవి బాబు, ఎస్సి, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు నకుమల్ల నర్సయ్య, బి.టి.ఎఫ్. జిల్లా అధ్యక్షులు శంకర్ బాబు, వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత



ప్రస్తుత కాలమానములో వాతావరణం అనేక వివిధ రూపాలలో మార్పులు చెందుతూ ఉన్నది. కానీ మనము తెలిసి తెలియక అవగాహనా లోపించి చేస్తున్నవాహనాల కాలుష్యం, రసాయన పదార్థాలు, ఎలక్ట్రానిక్ తరంగాలు, రసాయనపదార్థాలు కలిగిన రంగులు, టపాసులు కాల్చడం, ప్లాస్టిక్ ని వాడటం ఇలా అనేక విషయాలలో సందర్భం ఉన్న లేకపోయినా అధికంగా వినియోగిస్తూ చేస్తున్న పొరపాట్లవల్ల ఇంకా తొందరగా వాతావరణంలో అనేక పెనుమార్పులకి కారణం అవుతున్నాము, ప్రభుత్వాలు అనేక రూపాలలో పర్యవరణం గురించి ప్రకటనలు ఇస్తున్నా, వివిధ స్వచ్ఛంద సేవ సంస్థలు వీటి గురించి ప్రచారం చేస్తున్నా ప్రకటలవరకే అవుతున్నాయి. కొంత వరకు మాత్రమే వింటున్నారు. ప్రతి ఒక్కరికి తెలుస్తుంది, చూస్తూనే ఉన్నారు వాతావరణంలో ఎన్నో వింత వింత మార్పులు సంభవిస్తున్నాయని, అవి ఇంకా అధికమైతే వినాశనమే జరుగుతుంది అని.. అయినా తెలిసి కూడా ఆలోచనలు, పద్ధతులు మార్చుకోలేకపోతున్నారు, మార్పును స్వీకరించలేకపోతున్నారు. ఎవ్వరికి వాళ్ళు నాకెందుకు, నేను ఒక్కడిని మారకపోతే ఎం కాదు.. ఎదుటివాళ్ళు మారుతారులే అనే ధోరణి వలన కావొచ్చు. నేను ఒక్కడిని వాడితే ఎం కాదులే అని ఎవ్వరికి వల్లే అనుకోవడం వాళ్ళ భవిష్యత్ తరాలకి ప్రకృతి కోపాన్ని, ప్రళయాన్ని, విలయాన్ని మాత్రమే అందించవలసి వస్తుంది. ఇప్పటికయినా ఎవ్వరికి వాళ్ళు పర్యావరణాన్ని కాపాడడం నా బాధ్యత అని అలోచించి ఈ ప్రకృతి మనము హాని చేయకుండా ఉండాలి అని అనుకునప్పుడే మంచి మార్పులు వస్తాయి. గణపతి విగ్రహాలు రసాయనాలతో వాడినవి కాకుండా మట్టి విగ్రహాలు వాడండి. మీరు మట్టి గణపతి విగ్రహాలకు పూజలు చేసి నిమజ్జనం చేసే సమయంలో ఎట్టి పరిస్థితులలో ఈ మట్టి విగ్రహాలను చెరువులలో, నదులు, కాలువలు మరియు హుసేన్ సాగర్ లో వేయకండి. ఎందుకంటే ఈ మట్టి విగ్రహాలు సుళువుగానాని మట్టిగా అక్కడే ఉండిపోతాయి. అందరు వేయడంవల్ల మట్టి చాల వరకు చెరువులో, నదులలో అడుగుకు పేరుకపోయి ఉంటుంది. అది ఎవ్వరి బయటికి తీసే అవకాశం ఉండదు. ఆ మట్టి అంతా పేరుకుపోవడం వలన చిన్న వర్షం పడిన నదులు, చెరువులు నిండినట్లుగా అనిపిస్తుంది. ఈ చిన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించి అర్థం చేసుకోగలరు. మీరు మనస్ఫూర్తిగా ఆరాధించి, పూజించిన గణపతి విగ్రహాలను మన ఇంట్లో లేదా, కాలనీలలో పెద్ద డ్రములలో నీళ్లు ఉంచి నిమజ్జనం చేసి ఆ తర్వాత ఆ నీళ్లను, మట్టిని పార్కులలో, ఇండ్లలో పెంచుకుంటున్న మొక్కలకు, చెట్లకు పోయండి. పర్యవరణాన్ని కాపాడటమే కాకుండా సంప్రదాయాలను గౌరవహించినట్టు అవుతుంది, భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించడంతో పాటు మంచి బాధ్యతలను నేర్పించినట్టు ఉంటుంది.

డాక్టర్. వై. సంజీవ కుమార్.
ఫౌండర్ ప్రెసిడెంట్, స్కై ఫౌండేషన్.
9393613555,

## కొద్ది మందికే కంఠస్థం నేను..

ఈ పెనుగులాట నాది కాదు.
నా లోపల నాకు అడ్డంగా
నా శత్రువులెవరో
నా మెదడులో గుచ్చిన ఓ వాక్యానిది...
దానికి మొలిచిన నా పోలిక గల కవితది.

మరొకడు ముఖంపై పడ్డ గాటులా గుర్తుకొచ్చి
నేనొక్కడినే పత్రికల్లో , పుస్తకాల్లో
పుట్టపగిలినట్లు అక్షరాలను
దారిపొడవునా చల్లినట్లు నడుచుకుపోయే
ఒంటరి ప్రపంచంలో
భయానికి నిజమే తోడు
బాధకు మౌనమే బలం.
చుట్టూ కలమే రాత్రి కాపలా...

ఇంకొకడు పచ్చిగా నన్ను నెట్టేసిన రోజే
రేపు నన్ను లిఖించబోయే గీతంలా నిలచినా
ఆలపించడం ఇష్టంలేని వాళ్ళే ఎక్కువ
కొద్ది మందికే కంఠస్థం నేను.

అందరూ మరిచినా
కాలం గుర్తుపెట్టుకుని
నాలో నేను పోగొట్టున్నవి ఏరి పెట్టి
నా మనసు ఆకలి తీర్చుతుందనే
నమ్మకం అంటే చాలా ఇష్టం.

చందలూరి నారాయణరావు
9704437247

## ఆగని వాన



ఎడతెరపి లేని వాన
మేఘానికి చిల్లు
పడ్డట్టు
రోజంతా వర్షపు జల్లు
ప్రకృతి పగబట్టిందా!?

తడిసిన చలికి
వణుకుతున్న నేల
పచ్చని గడ్డిని
వెచ్చకు కప్పుకుంటుంది!

నిన్నటి వరకు
ఎండిన చెట్లు
వానతో పోరాడి
నేల కూలుతున్నాయి!

వరదల దారులు
నదుల వైపు
నిండిన నదులు
ఆయాస ఘోషలు!
ప్రశాంత ప్రకృతి
వికృతరూపం దాల్చితే
మనిషికి ఆప తరమా
ఇది పాపాల శాపమా!

అయితే అనావృష్టి
లేదంటే అతివృష్టి
ఇది సృష్టి ధర్మమా
మానవ దృష్టి ప్రాస్వమా!

జగ్గయ్య.జి
9849525802

## అత్యాచారాలకు ఉరిశిక్షే బెటర్ !

అత్యాచారాలకు ఉరిశిక్షే సరైనదన్న అభిప్రాయం ఇప్పుడు సర్వత్రా వినిపిస్తోంది. మహిళల దగ్గర నుంచి పాలకుల వరకు ఇదే చెబుతున్నారు. అలాగే మమతా బెనర్జీ కూడా ఇదే విషయాన్ని ముందుంచారు. నిజంగానే ఉరిశి విధించాల్సిందే. మనదేశంలో స్త్రీని గౌరవంగా చూసుకునే ఆచారం నుంచి ఇప్పుడు అత్యాచారం వైపుకు వెళుతున్నాం. నిజంగానే మన చట్టాలను కఠినతరం చేసుకోవాల్సి ఉందని వరుస ఘటనలు మనలను హెచ్చరిస్తున్నాయి. అత్యాచారాలకు పాల్పడినవారిని వారంలోగా బహిరంగంగా ఉరితీయాలి. అప్పుడే మృగాళ్లకు భయం పుడుతుంది. అత్యాచారం చేయాలంటేనే వణికి పోయేలాగా మన చట్టాలను కఠినం చేసుకోవాల్సిన అసవరాన్ని తాజాగా కోల్‌కతా ఘటన చెబుతోంది. కొంతమంది గ్యాంగుగా అభయను చెరిచి హత్య చేశారు. అందులో ఓ మహిళా స్నేహితురాలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అత్యాచారం చేసిన వారికి ఆమె సహకరించినట్లు సోషల్ మీడియా కోడై కూస్తోంది. కానీ ఒక వ్యక్తిని బలిచేసి అతడి చుట్టూ నాటకాన్ని తిప్పుతున్నారు. ఇంతగా అధికార యంత్రాంగం ఉన్న మనదేశంలో అక్కడ ఏం జరిగిందో గుర్తించి ఇంకా శిక్షించలేక పోతున్నాం. ఉరిశిక్ష వేయాలంటున్న మమతా బెనర్జీ ముఖ్యమంత్రిగా ఉన్నా...ఏమీ చేయలేకపోతున్నారు. శారీరకంగా పురుషుడి కంటే బలహీనురాలైన స్త్రీని మృగాళ్లు వెన్నాడుతున్నా..ఇంకా చూస్తూ కూర్చోవడం సరికాదు. నీతి వాక్యాలు పలుకుతున్న పాలకులు వెంటనే తగిన చొరవ తీసుకోవాలి. కోత్‌కతాతో ఇక గుణపాఠం కావాలి. దేశానికి ఒక సందేశం వెళ్లాలి. అత్యాచారం అంటే జడుసుకునేలా..ప్రాణాలు వదులు కోవాల్సిందే అన్న రీతిలో కఠిన శిక్షలు పడాలి. లింగ సమానత్వం గురించి మాట్లాడుతున్న వారు మృగాళ్ల గురించి మాట్లాడాలి. ఏ నేరానికైనా ముఖ్యంగా స్త్రీల మీద, బలహీనవర్గాల మీద జరిగే అకృత్యాలకు శిక్షలు చాలా కఠినంగా ఉండాలి. చిన్న, పెద్ద ఏ నేరాలైనా భయపెట్టే శిక్షలు, వాటి అమలు సరిగ్గా ఉన్నప్పుడే సమాజం బాగుపడుతుంది. ఎలాంటి కేసులో అయినా ఒకక్క నేరస్థుడు కూడా తప్పించుకోలేడన్నట్లుగా చట్టాలు, న్యాయవ్యవస్త ఉండాలి. నేరస్థులకు ఉరిశిక్షలు అమానవీయం అని చెప్పేవాళ్లను బహిష్కరించాలి. అలా అయితే మరి అమాయకులను చంపడం అమానవీయం కాదా అన్నది చర్చించాలి. 30 ఏండ్ల కిందట గుంటూరు దగ్గర దుండగులు బస్సుకు నిప్పు పెట్టిన సంఘటనలో 27 మంది సజీవ దహనమయ్యారు. ఆ దుండగుల న్యాయవాది వారిని ఉరి తీయకూడదని వాదించాడు. న్యాయానికే వారికి శిక్ష వేసే హక్కు లేనప్పుడు, పక్కవారిని చంపే హక్కు సామాన్యులకు ఉందా? బతికే హక్కు దుండగులకే ఉంటే మరి ఆ 27 మందికి బతికే హక్కు లేదా? ఇటువంటి వెర్రివాదనలు పక్కనపెట్టి శిక్ష రుజువైన ప్రతివారికి ముఖ్యంగా అత్యాచారం, హత్య వంటి సందర్భాలలో ఉరిశిక్షనే ఖరారు చేయాలి. ఒకసారి ఉరిశిక్ష పడ్డాక అతడిపై మళ్లీమళ్లీ విచారణ జరపకుండా చూడాలి. ఇటువంటి నేరస్థులు ఎంతమందయినా వెరవాల్సిన పనిలేదు. ముఖ్యంగా నేరచిత్ర ఉన్నటువంటి రాజకీయవేత్తలను, నేరచరిత్ర ఉన్న రాజకీయ నాయకులను కూడా ఉరితీయాల్సిందే. అలాంటి వారు పాలకులు అయితే శిక్షలు పడొద్దని కోరుకుంటారు. కలకత్తాలో నిరసన తెలుపుతున్న బీజేపీ వారు గురివింద గింజల్లా ప్రవర్తిస్తున్నారు. నిందితులెవరైనా కఠిన శిక్షలుంటేనే న్యాయం, ధర్మం పాటింపబడతాయని గ్రహించాలి. మానవత్వం కంటే, శిక్షలే ముఖ్యమని గుర్తించాలి. కసబ్ లాంటి వాడిని మేపి, ఏళ్లు కాలం గడిపి ఘనంగా మన న్యాయవ్యవస్త ఉందని చాటుకోవాల్సిన పనిలేదు. వెంటనే ఖతం చేయడమే శిక్షగా చూడాలి. దేశంలో మహిళలపై జరిగిన దారుణ అత్యాచారాల కేసుల్లో కేవలం 30 శాతం కేసుల్లోనే నిందితులకు శిక్షలు పడుతున్నాయంటే మన నేర ప్రాసిక్యూషన్ వ్యవస్థ ఎంత అధ్వాన్నంగా ఉందో గమనించాలి. అత్యాచారాలు చేసిన 72 శాతం నిందితులు నేర వ్యవస్థలో డొల్లతనాన్ని అసరాగా చేసుకొని నిర్ధోషులుగా బయటపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే కోల్‌కతా రేప్ కేసును చేపట్టడంలో మొదటి నుంచి జరిగిన తప్పులు ఆ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఆందోళనలకు దారి తీస్తోంది. అత్యాచార నిందితులకు సకాలంలో శిక్షలు పడకపోవడం వల్లనే కోల్‌కతా ఘటన జరిగిన వెంటనే దేశం యావత్తూ ఆందోళనకు దిగింది. చివరకు మమతాబెనర్జీ రాజీనామా చేయాలన్న డిమాండ్‌కు దారి తీస్తున్నాయి. అలాగే ఏటా 30,000 కు పైగా అత్యాచారాలు జరుగుతున్నట్లు గణాంకాలు చూస్తుంటే ఆందోళన కలిగించే విషయమే కాకుండా, నేర న్యాయవ్యవస్థలోని పోలీస్, ప్రాసిక్యూషన్, కోర్టులు, జైళు ఈ నాలుగు విభాగాల పనితీరు లోని డొల్లతనాన్ని ప్రశ్నిస్తోంది. దేశంలో ప్రతి పది నిమిషాలకు ఒక బాలికపై అత్యాచారం జరిగిందని తెలుసుకోవచ్చు. ఇన్ని జరుగుతున్నా నేరవ్యవస్థలోని నాలుగు విభాగాలు పోలీస్, ప్రాసిక్యూషన్, కోర్టులు, జైళ్ల త మ విధుల్లో సామూహిక వైఫల్యం చెందితే నేరస్థుల హృదయాల్లో శిక్ష అంటే ఏమాత్రం భయం ఉండడం లేదు. దర్యాప్తు ప్రారంభదశలో నేరం నమోదు ఆలస్యమైతే తప్పు చేసినట్టే. కోల్‌కతా వైద్య విద్యార్థిని కేసులో ఎఫ్ఐఆర్ నమోదు 14 గంటలు ఆలస్యమైంది. అంతేకాకుండా క్రైమ్‌సీన్‌ను రక్షించ కుండా ధ్వంసం చేశారు. దీంతో అనేక అనుమానాలు పెరిగి దర్యాప్తునే శంకించ వలసిన పరిస్థితి ఏర్పడింది. బద్లాపూర్ కేసులో కూడా ప్రజల ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకున్న తరువాత పోలీస్‌లు దర్యాప్తుకు రంగంలో దిగారు. ఎఫ్ఐఆర్ నమోదులో వాంగ్మూలాలు రికార్డు చేయడంలో విపరీతమైన జాప్యం చేయడంపై బొంబాయి హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. శిక్ష అమలులో విపరీతమైన జాప్యం చేస్తే బాధితులకు సకాలంలో న్యాయం అందించలేని వారవుతారు. అందుకే అత్యాచార కేసుల్లో ముందుగా కఠిన శిక్షలకు పూనుకోవాలి. వారం పదిరోజుల్లోగా కేసులను తేల్చేసి దోషులను బహిరంగంగా ఉరితీయాలి. అత్యాచార నిందితుడి ఆస్తులు లాగేసుకోవాలి. ఇలా కఠన శిక్షలు అమలు జరిగితే తప్ప దేశంలో ఇలాంటి అరచాకాలను అడ్డుకోలేం.

## సామాజిక బాధ్యత మరవద్దు

ప్రతి పండుగకు ఒక పరమార్థం ఉంటుంది సంప్రదాయాల పరిరక్షణతో పాటు ప్రకృతి మనగడకు సామాజిక బాధ్యతగా తీసుకోవాల్సిన అవసరం ఉన్నది ప్రతి పండుగ ఉత్సాహం వెనుక ఒక లక్ష్యం దాగి ఉంది నేల నీరు చెట్టు పుట్ట తదితర ప్రకృతి శక్తులను సంప్రదాయం మనది అయితే మట్టి గణపతి బదులుగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ గణపతులను ప్రతి సంవత్సరం ఎత్తు పెంచుతూ తయారు చేస్తూ శబ్ద కాలుష్యం జల కాలుష్యం పకృతి కాలుష్యానికి మనం ప్రయత్నిస్తున్నాం అయితే పర్యావరణహిత గణపతిలకు ప్రాధాన్యం ఇవ్వాలి ప్రస్తుతం పర్యావరణ పరిరక్షణ పై ప్రపంచవ్యాప్తంగా విస్తృతమైన చర్చ జరుగుతుంది పర్యావరణాన్ని పరిరక్షించే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన అందమైన సమాజాన్ని ఇవ్వవలసిన బాధ్యత మన అందరి పైన ఉంది పండుగల పరమార్థం కూడా అదే మనుషులను మూగజీవాలను ఇబ్బందులకు గురి చేయమని ఏ దేవుడు చెప్పలేదు చేతనైతే ఇతరులకు సాయం చేయాల్సింది పోయి తెలిసి తెలిసి ఇతరులను ఇబ్బందులు పెట్టడం సమంజసం కాదు పర్యావరణాన్ని కాపాడాలని ప్రభుత్వాలు పలు స్వచ్ఛంద సంస్థలు కూడా చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తున్నాయి దీన్ని మరో జాతీయ ఉద్యమంలో గురుకుల పెట్టవలసిన అవసరం ఉంది ఇలాంటి మంచి పనులకు కొంత ఇబ్బంది ప్రారంభంలో కావచ్చు తర్వాత క్రమంలో ఇది మంచి పరిణామంగా మార్పు చెందుతుంది వీటిపై పెట్టే ఖర్చు అన్నదానం సాంస్కృతిక కార్యక్రమాలు ఇతరత్న నైవేద్యాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తే చాలా మంచిది దీన్ని సమర్థించే వారిని కొందరు హిందూ వ్యతిరేకులుగా చిత్రీకరిస్తారు గణపతి అంటేనే ఇతను అందుకే మట్టి గణపతి పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



ఉమాశేషారావు వైద్య
లెక్చరర్ ఇన్ పాలిటిక్స్
జి.జె.సి దోమకొండ
9440408080

## వ్యాసకర్తలకు వినతి

రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.
mantalukathalu@gmail.com
-ఎడిటర్

# సమాజ హితానికి జీవితాన్ని అర్పించిన ధన్యజీవి

### కరీంనగర్ గాంధీ సెప్టెంబర్ 2... బో. వే. రా. జన్మదినం



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

సమాజ హితానికి జీవితాన్ని ధారబోసిన ధన్యజీవి కరీంనగర్ గాంధీ. దేశ ఆరు ఏడు దశాబ్దాల చారిత్రక నేపథ్యంలో వెంకట రామారావు 73 ఏళ్ల సుదీర్ఘ ప్రస్తానం విడ దీయరానిది. కరీంనగర్, తోటపెల్లి గాంధీగా పేరెన్నిక గన్న బోయినిపెల్లి వెంకట రామారావు కరీంనగర్ జిల్లా తోటపెల్లిలో పద్మ నాయక కుటుంబంలో 1920 సెప్టెంబర్ 2న జన్మించారు. బాల్యం నుంచే స్వతంత్ర ఆలోచనలు కలిగి, గాంధీ ప్రభావానికి లోనైనారు. అంటరాని తనాన్ని వ్యతిరేకించారు.

ఆర్యసమాజం, సంఘ సంస్కరణ ఉద్యమాలు, క్విట్ ఇండియా ఆకర్షితులై నైజాం పాలనకు, ఉర్దూ మీడియం పట్ల నిరసన వ్యక్తం పరిచారు. నిజాం వ్యతిరేక సాయుధ రైతాంగ పోరాటంలో నాయకత్వం వహించి క్రియాశీలక పాత్ర పోషించారు. తర్వాతి కాలంలో మహాత్ముని వేషం సిద్ధాంతాల ప్రభావాలకు లోనై, వాటిని పాటించడంతో తోటపెల్లి గాంధీ అని పిలిచేవారు. 1935 డిసెంబర్ 29,30,31,1936 జనవరి 1 తేదీలలో సిరిసిల్లలో జరిగిన ఆంధ్ర మహా సభలలో స్వచ్ఛంద దళ నేతగా సేవలందించారు. 1940లో చిల్వాకోడూరు, 48 లో జగిత్యాలలో, కోరుట్లలో వితంతు పునర్వివాహాలు జరిపించారు. 1945లో హరి జనులను దేవాలయ ప్రవేశం చేయించి సహ పంక్తి భోజనం ఏర్పాటు చేశారు. సురవరం ప్రతాపరెడ్డి గోల్కొండ పత్రికకు విలేఖరిగా పనిచేశారు.

బోయినిపెల్లి కార్య కలాపాలను తెలుసుకున్న నిజాం, కుటుంబ సభ్యులను వేధించి తండ్రి కొండాల్ రావును మాలీ పటేల్ పదవి నుంచి తొలగించి, కుమారుని తలపై బహుమతి ప్రకటించారు. కొండల్ రావును అక్టోబర్ లో అరెస్టు చేసి జైలు పాలు చేయగా, వెంకట రామారావు తప్పించుకుని, మెట్ పెల్లి ఖాదీ వస్త్ర కర్మాగారంలో జాతీయ పతాకాన్ని ఎగుర వేసి అజ్ఞాత వాసం గడిపారు. జమ్మికుంట రైల్వే లైను తొలగింపు విషయంలో కుట్ర కేసులో జైలుకు పంపారు. 1948లో గాంధీ మరణ వార్త విని జైలులో సంతాప సభ నిర్వహించారు. 1981లో ఖాదీ ఉద్యమాన్ని విస్తరించి, భారీ ఉత్పత్తులను, చేతి వృత్తులను కాపాడేందుకు "ఖాదీ నవ నిర్మాణ సమితి"ని స్థాపించారు. గాంధీ నెలకొల్పిన " "అఖిల భారత సర్వసేవా సంఘం"లో సభ్యులైనారు. 1994లో ఎన్టీఆర్ ప్రభుత్వం మద్య నిషేధం విధించగా, జిల్లా కమిటీ అధ్యక్షులుగా పని చేశారు. చంద్రబాబు ప్రభుత్వం మద్య నిషేధ ఉపసంహరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, ధర్నాలు, సత్యాగ్రహాలు చేశారు. హైదరాబాద్ లో "దక్షిణ భారత హిందీ ప్రచారసభ" వ్యవస్థాపక సభ్యులు. స్వాతంత్ర్యానంతరం కరీంనగర్ జి ల్లాలో సాహిత్య వికాసానికి ఎనలేని కృషి సల్పారు.

గ్రంథాలయ ఉద్యమంలో భాగస్వామియైన అనుభవంతో "జిల్లా గ్రంథాలయ సంస్థ"కు పలుమార్లు "అధ్యక్షులు"గా సేవలందించారు. ఆంధ్ర విద్యాభి వర్ధినీ గ్రంథాలయం 1939లో తన 19వ ఏట స్థాపించారు.93 వ ఏట మరణించే వరకూ కొన సాగించారు. 1962లో కరీంనగర్ జిల్లా రచయితల సంఘాన్ని స్థాపించారు. కవిసామ్రాట్, దివాకర్ల, వానమామలై, ధూపాటి, ఖండ వల్లి, పల్లా దుర్గయ్య, దాశరథి, సినారె, శేషేంద్రశర్మ, పోరంకి, దేవులపల్లి, గజ్జెల మల్లారెడ్డి, కాళోజీ, శతావధాని కృష్ణమాచార్య, పీవీ నరసింహారావు, చొక్కారావు ఆదిగా తమ సంస్థ ద్వారా సన్మానితుల గావించారు. సినారె రాజ్యసభ సభ్యులుగా ఉండగా, ఆయన సహకారంతో కరీంనగర్ జిల్లా రచయితల, సారస్వత జ్యోతి మండలికి వేరు వేరుగా భవనాల నిర్మాణాలు చేయించారు. కరీంనగర్ జిల్లా చరిత్ర, శాసనాల పరిశోధనలలో ధూపాటి వెంకట రమణాచార్యులు, బీఎన్ శాస్త్రి లాంటి వారితో స్వయంగా పర్యటనలో పాల్గొన్నారు.

నాణేలు, ఇటుకలు, తాళపత్రాలు, బండ రాతలు, పురా వస్తువులు సేకరించి శాఖా పరం చేశారు. జిల్లాలో దేవాలయాలు, స్వాతంత్ర్య సంగ్రామం నాటి అనుభవాల వ్యాస సంకలనం, ఆంధ్ర మహా సభల నిర్వహణ పుస్తకం,



వేంకట రామారావు గేయాలు స్వీయ రచనలు వెలువరించారు. 2001లో భారత మాత పురస్కారం, దివ్యజ్ఞాన సమాజం చెన్నై వారిచే లైఫ్ అచీవ్ మెంట్ అవార్డు, రాజీవ్ మెమోరియల్ ట్రస్టు ద్వారా బంగారు కంకణం, గాంధీ మనమరాలు చేతుల మీదుగా లక్ష నగదు పొందారు. స్వర్ణ కంకణాలు, స్వర్ణ ఆభిషేకాలు స్వీకరించి, గ్రంథాలయ విభూషణ్, ఉపన్యాస కేసరి, విశ్వ బంధు. హరిజన బంధు, అపరగాంధీ లాంటి బిరుదులకు పాత్రులైనారు. 2005లో కాకతీయ విశ్వ విద్యాలయం డాక్టరేట్ బిరుదుతో సన్మానించింది.

భారత ప్రభుత్వం స్వతంత్ర్య సమర వేయోధుల ఎంపిక కమిటీ రాష్ట్ర అధ్యక్షుడుగా, కేంద్ర ప్రభుత్వ కమిటీ సభ్యులుగా ఉన్నారు. 93 ఏళ్ల ప్రాయంలో జారి పడి 2014 అక్టోబర్ 27న చికిత్స పొందుతూ డెక్కన్ హాస్పిటల్ లో మృతి చెందారు. రాష్ట్ర ప్రభుత్వం మానేరు తీరాన అధికార లాంఛనాలతో అంత్య క్రియలు నిర్వహించగా, నాటి సీఎం కేసీఆర్, ప్రముఖులు పాల్గొని నివాళులు అర్పించారు. రాజేంద్ర ప్రసాద్, నెహ్రూ, శాస్త్రి, ఇందిర, వినోబా, జయప్రకాశ్ లాంటి ప్రముఖులతో కలిసి సమావేశంలో పాల్గొన్న, వారి స్ఫూర్తిని సహచరులకు అందించి భారత రాష్ట్రపతిచే క్విట్ ఇండియా ఉత్సవాల సందర్భంగా పురస్కార గ్రహీతయైనారు అపరగాంధీ బోయినిపెల్లి ..

# ధనార్జనే ధ్యేయంగా కల్వకుంట్ల కుటుంబం పని చేసింది

## అధికారం పోయేసరికి ప్రభుత్వం పైన బురదజల్లే ప్రయత్నం
## పది సంవత్సరాల్లో చేయలేనిది 10 నెలల్లో చేసి చూపించాం
## ప్రజా సంక్షేమం మా లక్ష్యం



**జమ్మికుంట సెప్టెంబర్ 01 (ప్రజామంటలు):** కాంగ్రెస్ నేత పిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి నివాసంలో ఆదివారం జమ్మికుంట లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు పరిపాలించిన ఏం చేయలేకపోయింది. ధనార్జనే ధ్యేయంగా కల్వకుంట్ల కుటుంబం గడిపింది. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అక్రమాలు అన్ని ఒక్కొకటి బయటపడుతున్నాయనీ, అధికార దాహంతో ఒక మహిళ 150 రోజులు జైల్ లో ఉండాల్సి వచ్చింది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే జీర్ణించుకోకుండ బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. రైతులకు రుణమాఫీ చేస్తమని చెప్పి చేసి చూపెట్టింది.మొదటి విడతగా లక్ష వరకు,రెండవ విడతగా లక్షా యాభై వేలు, మూడవ విడతగా వారీగా 2 లక్షల వరకు ఉన్న రైతుల రుణాలను మాఫీచేసింది. ఆధార్ తప్పిదాలు, రుణం తీసుకునే క్రమంలో పేరు తప్పిదాల వల్ల రుణమాఫీ కాని వారికి నేరుగా వ్యవసాయ శాఖ అధికారులు తమ గ్రామాలకు వచ్చి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు.సమస్య పరిష్కారం దిశగా వ్యవసాయ అధికారులు కృషి చేస్తున్నారు. 2 లక్షలు, 2 లక్షల పైబడిన వారికి త్వరలోనే రుణమాఫీ, రుణమాఫీ విషయంలో బిఆర్ఎస్ పార్టీకి సరైన అవగాహన లేదు. కావాలని బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్లో సన్నాలకు 500 బోనస్ ఇచ్చే ప్రయత్నం చేస్తుంది.9 సంవత్సరాల నుండి గ్రామాల్లో రేషన్ కార్డులు ఏందుకు ఇవ్వలేదు. రేషన్ కార్డులు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెట్టారు. బ్యాంక్ వెళ్ళి సంప్రదిస్తే వారికి కూడా రుణం మాఫీ అవుతుంది. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా రుణమాఫీ ఆలస్యం అయ్యింది తప్ప మరొకటి కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తీర్చే భాధ్యత మాది. ప్రభుత్వ భూములను కాపాడాలని, అన్యాక్రాంతం అయినా భూములను తిరిగి తీసుకువచ్చి ప్రకృతిని కాపాడుతున్నం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేశం కోటి, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్, ఇల్లందకుంట మండల అధ్యక్షుడు ఇంగిలే రామారావు, కౌన్సిలర్లు శ్రీపతి నరేష్, శ్రీహరి, దిడ్డి రాము, నాయకులు సతీష్ రెడ్డి, రవి పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఆయిల్ పేడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి



**వేలేరు సెప్టెంబర్ 01 (ప్రజామంటలు):** వేలేరు మండల కేంద్రంలో ఆదివారం కూరపాటి వెంకటమ్మ (పద్మశాలి) కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన జంగా రాఘవరెడ్డి అనంతరం మహమ్మద్ రాజబాబు తండ్రి యాకుబ్ మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పిన్నింటి తిరుపతి రెడ్డి కాలు విరగగా వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కీర్తి వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి సద్దాం హుస్సేన్, మాజీ ఉపసర్పంచ్ జుర్రు సంపత్, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు రాజ మల్లయ్య, జోడిమంతల సంపత్, మండలి ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రసాద్, జరుపల రమేష్, లింగయ్య, బైరి అనిల్, రణధీర్ రెడ్డి, భరత్, ప్రశాంత్, జంగా అభిమానులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన నాయకులు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా కేంద్రం లో నూతనంగా స్థాపించించిన ఎం.ఆర్. మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్. పాల్గొన్న బీర్పూర్ మండల సింగిల్ విండో చైర్మెన్ రామచందర్ రావు మరియు హాస్పిటల్ యాజమాన్యం

# భారతీయ సంస్కృతిని భావితరాలకు అందించాలి




**హైదరాబాద్ సెప్టెంబర్ 01 (ప్రజామంటలు):** భారతీయ సంస్కృతిని సనాతన ధర్మాన్ని భావితరాలకు అందించాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నదని వేద సంస్కృత పండితులు కుప్పా శ్రీనివాస శాస్త్రి అన్నారు. బ్రాహ్మణ సంక్షేమవేదిక ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ సాయి త్రిశక్తి పీఠం ఉప్పల్ హైదరాబాద్ లో నిర్వహించిన శ్రీ గురుభ్యోనమః కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్బంగా విద్యారంగం లో సేవలు అందిస్తున్న తెలుగు రాష్ట్రాలకు చెందిన ఉపాధ్యాయుల తో పాటు జగిత్యాల జిల్లా రాయికల్ బాలుర ఉన్నత పాఠశాల తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ ను ఘనంగా సన్మానించారు.అనంతరం బిర్లామందిర్ ప్రధాన అర్చకులు యం.లక్ష్మీనరసింహాచార్యులు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయులకు అత్యున్నత గౌరవం ఉందని దానిని నిలుపుకోవడానికి ఉపాధ్యాయులు విశేషంగా కృషి చేయాలని కోరారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంక్షేమ వేదిక వ్యవస్థాపక కార్యదర్శి బాల శ్రీనివాసులు ప్రధానకార్యదర్శి మోహన్ కుమార్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో నేటి ప్రజావాణి రద్దు

## కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**జగిత్యాల సెప్టెంబర్ 01 (ప్రజామంటలు):** సెప్టెంబర్ రెండవ వ తేదీ (సోమవారం) కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని భారీ వర్షాల నేపథ్యంలో రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో చెరువులు, కుంటలు, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రజలకు, ఎలాంటి ఇబ్బందులు కలగద్దు అనే ఉద్దేశంతో పాటు జిల్లా యంత్రాంగం అంతా సహాయక చర్యలలో నిమగ్నం అయినందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు.ఇట్టి విషయాన్ని గమనించి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి ఎవరూ రావద్దని, వచ్చే సోమవారం ప్రజావాణి యథావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ అట్టి ప్రకటనలో వెల్లడించారు.

# బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి

## ఎంపీ ఆర్. కృష్ణయ్య, వీహెచ్, కూనంనేని దీక్ష చేస్తున్న సిద్దేశ్వర్ కు పరామర్శ



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 01 (ప్రజామంటలు):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కులగణనను చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీసీ నాయకులు సిద్దేశ్వర్,సంజయ్ లు చేస్తున్న ఆమరణ నిరాహార దీక్ష ఆదివారం నాటికి ఎనిమిదవ రోజుకి చేరుకుంది.ఆదివారం గాంధీ ఆసుపత్రిని సందర్శించిన రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీ.హన్మంత్రావు, సీపీఐ శాసనసభ పక్ష నాయకులు కూనంనేని సాంబశివరావు లు సందర్శించి, దీక్ష చేస్తున్న సిద్దేశ్వర్ కు తమ సంఘీబావం తెలిపారు.కామారెడ్డి ఎన్నికల సభలో కాంగ్రెస్ ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను రేవంత్ ప్రభుత్వం వెంటనే అమలుచేయాలని, రాష్ట్రంలో కులగణన ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. బీసీ నేతల ఆమరణ నిరాహర దీక్షకు ప్రభుత్వం స్పందించి, వీరి డిమాండ్లను అమలు చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే ఈ విషయమై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఆరోగ్యం క్షీణించడంతో శనివారం అర్ధరాత్రి గాంధీ నుంచి సిటీలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి సంజయ్ కుమార్ ను తరలించారు. ప్రస్తుతం ఐసీయూలో ట్రీట్మెంట్ పొందుతున్నట్లు వారి అనుచరులు తెలిపారు.

# ములుగు వరద ప్రాంతాల పరిశీలనకు వెళ్లిన మంత్రి సీతక్క



**హైదారాబాద్ సెప్టెంబర్ 01 (ప్రజామంటలు):** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారి వర్షాల నేపథ్యంలో సహయక కార్యక్రమాల పరిశీలన కోసం మంత్రి సీతక్క ములుగు జిల్లాకు బయలుదేరి వెళ్లారు.వరద ముప్పు తగ్గే వరకు ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని,ప్రజలు వాగులు,చెరువులు దాటకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు.చెరువులు, వాగుల కింద గ్రామాల ప్రజలను అవసరమైతే తరలించేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు.శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించే వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలను,మట్టిగోడలు నాని కూలిపోయే ప్రమాదం ఉందని,ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆమె కోరారు.అధికారులకు సమచారమందిస్తే పునరావస కేంద్రాలకు తరలిస్తారాని,తాను ఆ ప్రలకు అందుబాటులో ఉండడానికి నియోజక వర్గానికి వెళుతున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు.

# భారీ వర్షాలు దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

## ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్







**జగిత్యాల సెప్టెంబర్ 01 (ప్రజామంటలు):** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టామని అన్నారు. జిల్లాలోని వివిధ శాఖల సమన్వయంతో ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్దంగా పని చేయాలని అధికారులకు సూచించారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలను చైతన్య పర్చాలని సూచించారు.ప్రజలు కూడా వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు,కాలువలు,కుంటలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. విద్యుత్ స్తంభాల సమీపంలోకి వెళ్లవద్దని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# పెన్షన్ విద్రోహ దినం సెప్టెంబర్ 1

## కంట్రిబ్యూటరి పెన్షన్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి
## సిపిఎస్ ను అంతం చేసే వరకు ఉద్యోగుల పోరాటం ఆగదు
## గళమెత్తి గర్జించిన ఉద్యోగ సంఘాలు
## తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ జగిత్యాల జిల్లా చేర్మన్ భోగ శశిధర్, సెక్రెటరి జనరల్ గంగుల సంతోష్ కుమార్







**జగిత్యాల సెప్టెంబర్ 01 (ప్రజామంటలు):** సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ జగిత్యాల జిల్లా చేర్మన్ భోగ శశిధర్, సెక్రెటరి జనరల్ గంగుల సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల ఎమ్మెల్సి కూర రఘోత్తం రెడ్డి జగిత్యాల విచ్చేసిన సందర్భంగా ర్యాలీలో పాల్గొని సంఘీభావం తెలిపారు. పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా ఆదివారం అన్ని సంఘాల ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, రిటైర్డ్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఉద్యోగుల పాలిట శాపంగా మారిన కంట్రీబుటరి పెన్షన్ విధానం అంతమయ్యే వరకు విశ్రమించకుండా పాత పెన్షన్ విధానాన్ని సాధించుకోవాలని సంకల్ప బలంతో జిల్లా కేంద్రం లోని మిని స్టేడియం నుండి తహసీల్ చౌరాస్తా వరకు నినాదాలు చేస్తు ర్యాలీ బయలుదేరి నిరసన ప్రదర్శన చేపట్టారు. సిపిఎస్ ని రద్దుచేసి ఓపిఎస్ ని కొనసాగించాలంటూ ఉద్యోగులు గళమెత్తి గర్జించారు. సిపిఎస్ పెన్షన్ విధానాన్ని ఖండిస్తూ ప్రభుత్వ ఉద్యోగులందరూ సెప్టెంబర్ 1 ని విద్రోహ దినంగా పాటిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం లోని ప్రస్తుత ప్రభుత్వం మేనిఫెస్టో లో పొందుపరచిన సందర్భంగా వెంటనే స్పందించి నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరారు. పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించే వరకు ఉద్యోగ సంఘాల పోరాటం ఆగదని హెచ్చరించారు. కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి మిర్యాల నాగేందర్ రెడ్డి, టీజివో జిల్లా కార్యదర్శి మామిడి రమేష్, ట్రెసా అధ్యక్షులు యం.డి. వకీల్, కృష్ణ, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు హరి అశోక్ కుమార్, ఆర్ టి యు అధ్యక్ష కార్యదర్శులు యాళ్ల అమర్నాథ్ రెడ్డి, బోయినపల్లి ఆనందరావు, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చంద్రయ్య, ముజాహిద్ ఖాన్, సిపిఎస్ ఈ యు అధ్యక్ష కార్యదర్శులు గంగాధరి మహేష్, సర్వ సతీష్, గొల్లపెల్లి మహేష్ గౌడ్, మ్యాన పవన్ కుమార్, ఎంపిఓ సంఘం అధ్యక్షులు కందుకూరి రవిబాబు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి రవిందర్, జే ఎల్ సంఘం అధ్యక్షులు అత్తినేని శ్రీనివాస్, టిఆర్ టిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు బోగా రమేష్, కొక్కుల రాంచంద్రం టి ఆర్ టి ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు తుంగూరి సురేష్, గుర్రం శ్రీనివాస్ గౌడ్. డి టి ఎఫ్ అధ్యక్షులు నరేందర్, ఎస్ టియు అధ్యక్ష కార్యదర్శులు హరికిరణ్, మచ్చ శంకర్, బి టి ఎఫ్ అధ్యక్షులు శంకర్ బాబు, టిటియు అధ్యక్షులు జితేందర్ రెడ్డి, నునావత్ రాజు, సంఘాల నాయకులు గణేష్, సాహెద్ బాబు, రవిందర్, రాజేందర్, రాజేశం, మధుకర్, ప్రమోద్, మహమూద్, సురేందర్, సోహెల్, శ్రావణి, ఇంద్రజ, సుమేరా పర్వీన్, డా. రాజేందర్ రెడ్డి, డా. సంతోష్, డా. శ్రీనివాస్, వరప్రసాద్, ఆనంద్, పూర్ణచందర్, ఆనంద్, రాజ్ కుమార్, ప్రవీణ్ రెడ్డి, నగేష్, బేగ్, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, రిటైర్డ్ ఉద్యోగులు, పాల్గొన్నారు.

# వృద్దురాలిని సురక్షిత ప్రాంతానికి తరలిస్తున్న తహసీల్దార్ జమీర్

## కెజిబీ పాఠశాల వసతి గృహంలో విద్యార్థులను వివరాలు అడుగుతున్న తహసీల్దార్ జమీర్

## గొల్లపెల్లి మండల కేంద్రంలో జలమయమైన ప్రధాన రహదారి







**గొల్లపల్లి సెప్టెంబర్ 01 (ప్రజామంటలు):** గొల్లపెల్లి మండలం లో ఆదివారం ఎడతెరిపి లేకుండా కురిసిన కుండపోత వర్షానికి జనజీవనం స్థంభించింది. భారీ వర్షం ధాటికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. గ్రామాల్లో అంతర్గత రోడ్లు వరద నీటితో బురద మయమాయ్యాయి. మురికి కాల్వలు వరద నీటితో ఉప్పొంగి రోడ్ల పైకి పొంగి పోర్లాయి. మురికి కాల్వలు వర్షం నీటితో పొంగి పొర్లడంతో స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఎడతెరిపి లేకుండ కురిసిన కుండపోత వర్షానికి, కాలువలు, వాగులు వంకలు, చెరువుల మత్తడులు, పలు గ్రామాల్లోని రహదారులపై ఉన్న వంతెనలు వరద నీటితో పొంగిపోర్లయి. పై నుంచి వరద నీరు భారీగా వచ్చి చేరడంతో చెరువులు నిండుకున్నాయి. పలు గ్రామాల్లో పైనుంచి వచ్చిన వరద నీటితో ఇటీవల వేసిన వరి పంట కొట్టుకుపోయి రైతంగానికి కన్నీళ్లు మిగిల్చింది. పలు గ్రామాల్లో వర్షం ధాటికి మొక్కజొన్న పంట నేలవాలి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. చిల్వకోడూరు, గోవిందుపల్లె, దట్నూర్, చెందోలి, భీంరాజ్ పల్లె, లక్ష్మి పూర్, ఆత్మకూరు, దమ్మన్నపేట గొల్లపెల్లి, అబ్బపూర్, లోత్తునూరు తదితర గ్రామాల్లో పత్తి చేన్లలోకి వరద నీరు వచ్చి చేరి పత్తి పంట తీవ్రంగా దెబ్బ తిన్నది. మండల కేంద్రంలోని కేజీబివి పాఠశాల వసతి గృహం సమీపంలోకి పై నుంచి వరద నీరు వచ్చి చేరడం తో వసతి గృహం లోని నీరు కలుషి తమయినట్లు ప్రత్యేక అధికారి పద్మ, సిబ్బంది, విద్యార్థులు తహసీల్దార్ జమీర్ కు సమాచారం అందించారు. దింతో అక్కడికి చేరుకున్న తహసీల్దార్ పక్కనే ఉన్న ఊర చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలను ఒక్క రోజు ఇళ్లలోకి పంపించేందుకు ఉన్నంతధికారులకు సమాచారం అందించారు. అలాగే మండల కేంద్రం లో ఒక ఇంటిలోకి వర్షం నీరు వచ్చి చేరడం తో అందులో ఒంటరిగా నివాసం ఉంటున్నా నిరుపేద వృద్దురాలిని తహసీల్దార్ జమీర్ తన సొంత వాహనం లో బంధువుల ఇంటికి పంపించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ జమీర్, ఎంపిడివో రామ్ రెడ్డి సురేష్ రెడ్డి, కార్యదర్శి మధు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది ఆయా గ్రామాలను పరిశీలించారు. ఎస్సై సతీష్ కుమార్ వెనుగుమట్ల, బొంకూరు గ్రామాల్లోని సదజాల వాగును పరిశీలించారు.

## సిపిఎస్ రద్దు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే తపస్



**జగిత్యాల సెప్టెంబర్ 01 (ప్రజామంటలు):** రాష్ట్రంలో కాంట్రిబ్యూటర్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ జగిత్యాల జిల్లా శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞాపన చేసింది. ఆదివారం ఆ సంఘం కార్యాలయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియ జేసిన అనంతరం సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.... ఉద్యోగ ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్ అయిన సిపిఎస్ రద్దు అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించాలని... ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ సిపిఎస్ రద్దుకు హామీ ఇచ్చినమేరకు వెంటనే రాష్ట్రంలో పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని వారు కోరారు. పాత పెన్షన్ విధానం మాత్రమే ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆమోద యోగ్యంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య, బోయినపల్లి ప్రసాదరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అయిల్నేని నరేందర్రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్, జిల్లా బాధ్యులు మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

### విద్యాసంస్థలకు సెలవు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ సెప్టెంబర్ 01 (ప్రజామంటలు):** భారీ వర్షాల నేపథ్యంలో చెరువులు, కుంటలు, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో...ప్రజలకు, ఎలాంటి ఇబ్బందులు కలగద్దు అనే ఉద్దేశంతో రేపు అనగా..సెప్టెంబర్ 2 వ తేదీన సోమవారం జరగబోయే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే జిల్లాలోని అన్నివిద్యా సంస్థలకు రేపు 2వ తేదీన (సోమవారం) సెలవును జిల్లా కలెక్టర్ ప్రకటించారు. రేపు సెలవు ఇస్తున్నందున ఈ నెల 14 వ తేదీన రెండవ శనివారం సందర్భంగా ఉన్న సెలవు విద్యాసంస్థలకు వర్తించదని ఆరోజున విద్యాసంస్థలు పనిదినంగా గమనించాలన్నారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు విధిగా ఈ ఆదేశాలను పాటించాలని సూచించారు.

## రామచంద్రపురం గ్రామంలో 'శ్రీకృష్ణ పల్లకి ఊరేగింపు'



**జనగామ సెప్టెంబర్ 01 ప్రజామంటలు :** శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో ప్రబోధ సేవాసమితి-హిందూ జ్ఞాన వేదిక- త్రైత సిద్ధాంతం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, రామచంద్రపురం గ్రామం కొన్నె ఉపేందర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా ఆదివారం పల్లకి ఉత్సవ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ కృష్ణాష్టమి నుండి నేటి వరకు పందిరిలో పూజలు అందుకున్న శ్రీకృష్ణ భగవానులవారు ఈరోజు పల్లకిలో ముస్తాబై భక్తుల కోలాటాల మధ్యల ,సన్నాయిలతో, భగవద్గీత శ్లోకాలతో, జయ ద్వానాల మధ్యల రామచంద్రపురం పురవీధుల గుండా స్వామివారి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. హిందూ జ్ఞాన వేదిక జనగామ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.... శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీతలో తెలిపిన రహస్యమైన విలువైన జ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకొని బుద్ధికి జ్ఞాన తేజస్సు కలిగించుకొని ఆ కృష్ణ పరమాత్మ లోనికి ఐక్యం కావాలని ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమం జనగామ, భువనగిరి, చేర్యాల కమిటీ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ లోకమాత (గాజుల) పోచమ్మ తల్లి దేవాలయ 62వ వార్షికోత్సవము

### పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్



**జగిత్యాల సెప్టెంబర్ 01 (ప్రజామంటలు):** జగిత్యాల పురాణిపేట శ్రీ లోకమాత (గాజుల) పోచమ్మ తల్లి దేవాలయ 62వ వార్షికోత్సవములో భాగముగా కుంకుమ అర్చన, అన్నదాన కార్యక్రమంనకు చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరు కాగా ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం తెలిపి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భముగా లక్కీ డిప్ ద్వారా గెలిచిన భక్తులకు అమ్మవారీ శేష వస్త్రములు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు చైర్ పర్సన్ గారిని సన్మానించి అమ్మవారి ప్రసాదము అందజేశారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ. శ్రీ లోకమాత పోచమ్మ తల్లి ఆశీస్సులతో జగిత్యాల పట్టణ ప్రజలు అందరు శుభిక్షముగా ఉండాలని ఆకాంక్షించారు.ఇట్టి కార్యక్రమములో కౌన్సిలర్ ములస్థం లలిత మునిందర్, ఆలయ కమిటి అధ్యక్షులు గాజుల రాజేందర్ మరియు ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు ఉన్నారు.


# పాత పెన్షన్ సాధనే లక్ష్యం

## పెన్షన్ విద్రోహ దిన నిరసనలో ఉద్యోగ సంఘాల నాయకులు




**జనగామ సెప్టెంబర్ 01 (ప్రజామంటలు):** ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ సాధన కోసం ఐక్యంగా ఉద్యమిస్తామని ఒపిఎస్ మినహా మరే ప్రత్యామ్నాయాలకు అంగీకరించేది లేదని, తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ జనగామ జిల్లా కమిటీ అధ్యక్షులు ఖాజా షరీఫ్ హెచ్చరించారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం రాష్ట్రంలో అమలు అయిన సెప్టెంబర్ 1 వ తేదీన జరిపే పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఉద్యోగ విరమణ అనంతరం బ్రతుకే లేకుండా చేస్తున్న సిపిఎస్ పైన ఉద్యమించడానికి జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సముదాయంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిజిజెఎస్ జిల్లా అధ్యక్షులు ఖాజా షరీఫ్ మాట్లాడుతూ.... ఎన్నికల ముందు ఇచ్చిన సిపిఎస్ రద్దు, ఒపిఎస్ అమలు హామీని నిలబెట్టుకోవాలని, సిపిఎస్ పేరు మార్చి యుపిఎస్ అని మార్చడం ద్వారా మరో మోసానికి కేంద్రం ఒడిగడుతుందని, ఒపిఎస్ మినహా మిగాతావేవి తమకు సమ్మతం కాదని,ఒపిఎస్ సాధనే ద్యేయమని అన్నారు. టిఎన్జిఒ ప్రధాన కార్యదర్శి నీలం కొర్నేలియస్ మాట్లాడుతూ.... ఉద్యోగుల ఉద్యోగ విరమణ అనంతరం ఆర్థిక భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, కేంద్రం తీసుకువస్తున్న యుపిఎస్ విధానాన్ని వ్యతిరేకించి, పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో టిఎన్జిఒ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రావు, పిఆర్టియుటిఎస్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, టిపిటిఎఫ్ అధ్యక్షులు లక్ష్మయ్య, సిపిఎస్ నాయకులు లక్ష్మణ మూర్తి, రాజు, ఐఎన్టియుసి నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస రావు ప్రధాన కార్యదర్శి ఎల్లా రెడ్డి నాయకులు రామ నర్సయ్య, రొండ్ల శ్రీనివాస్ రెడ్డి, హమీద్, నాగార్జున, కనకయ్య, రవీందర్, అంకూషా వలి, వేణు, శ్రీధర్, చందర్ తదితరులు పాల్గొన్నారు.

## 2 లక్షల 50 వేల ఎల్ఓసి అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**జగిత్యాల సెప్టెంబర్ 01 (ప్రజామంటలు):** రూరల్ మండలం హైదర్పల్లి గ్రామానికి చెందిన దారుకోట మల్లమ్మ మెదడు సంబంధిత సమస్య తో బాధపడుతూ చికిత్స చేసుకొనే ఆర్థిక స్తోమత లేక బాధపడుతూ ఉండగా స్థానిక నాయకులు మాజీ ఉపసర్పంచ్ గంగాధర్ జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి విషయాన్ని తీసుకు రాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి ని వారి కుటుంబ సభ్యులకు హైదరాబాదులో అందజేశారు.వెంటనే స్పందించి చికిత్సకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే కి, ముఖ్యమంత్రి కి ధారుకోట మల్లమ్మ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

## భారీ వర్షాలు...నేల కొరిగిన వృక్షాలు...

### బౌద్ధనగర్ లో పర్యటించిన కార్పొరేటర్ కంది శైలజ



**సికింద్రాబాద్ సెప్లెంబర్ 01 (ప్రజామంటలు):** రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో బన్సీలాల్ పేట, బౌద్ధనగర్ డివిజన్ లల్లో పలు చోట్ల చెట్లు కుప్పకూలగా, పలు రహదారులపై భారీగా వర్షపు నీరు నిలిచింది. బౌద్ధనగర్ లోని ఎస్ఎంఆర్ కాంప్లెక్స్ వద్ద భారీ చెట్టు కుప్పకూలింది. అదృష్టావశాత్తు ఆ సమసయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. కార్పొరేటర్ కంది శైలజ సంబందిత అధికారులకు విషయం తెలపగా ఎలక్ట్రిసిటీ ఏఈ రాము, జీహెచ్ఎమ్సీ సిబ్బందితో కూలిన చెట్టును తొలగించారు. బన్సీలాల్ పేట డివిజన్ మేకల మండి ప్రాంతంలో భారీగా వాన నీరు నిలిచిపోవడంతో జనాలు రాకపోకలకు ఇబ్బంది పడ్డారు. గాంధీనగర్ కు వెళ్ళే రోడ్డు వర్షపునీటిలో మునిగింది.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి**

**అవసరమైతేనే బయటకు వెళ్ళాలి**

**అత్యవసర పరిస్థితిలో సంప్రదించాలిసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9052308621**

**గ్రామ, మండల స్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ సెప్టెంబర్ 01 (ప్రజామంటలు):** ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో వాతావరణ శాఖ ఆది, సోమవారాలలో భారీ వర్షాల దృష్ట్యా రెడ్ అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజలు భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని... లో లెవల్ వంతెనలు, కాజ్ వేలు, వరద ప్రవాహం ఏర్పడే ప్రాంతాల మీదుగా రాకపోకలను జరపరాదని, కుండపోత వర్షాలతో వాగులు, వంకలు పొంగిపోర్లే అవకాశం ఉన్నందున మత్స్యకారులు చేపల వేటను చేయరాదని ఆయన కోరారు. జిల్లాలోని చెరువులు, కుంటలలో చేరుతున్న వరద ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షించడంతో పాటు పట్టణ ప్రాంతాలలో డ్రైనేజీలు, మ్యాన్ హెూల్స్ కూరుకుపోయి వర్షపు నీరు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఉధృతంగా రోడ్లపై ప్రవహిస్తున్న వరద నీటిని కలవర్టుల వద్ద గాని రోడ్లపై గాని దాట రాదన్నారు. వరద తాకిడి ఉన్న ప్రాంతాలలో గ్రామ ప్రజలు వరద ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా అధికారులకు సహకరిస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలన్నారు. శిథిల భవనాలలో కూలిన ఇళ్లల్లో, వర్షాలకు తడిసిన మట్టి గోడ ఇండ్లలో ప్రజలు నివాసం ఉండరాదని తెలియజేశారు. ఇతర జిల్లాల్లో చేపలను పట్టేందుకు వెళ్ళినప్పుడు ప్రాణాపాయం జరిగిన నేపథ్యంలో మన జిల్లాలో మత్స్యకారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేపలు పట్టేందుకు చెరువులు, వాగులు వంకల వద్దకు వెళ్ళరాదన్నారు. తడిసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్ , పోల్స్ వద్దకు ప్రజలు వెళ్లరాదని, వాటికి దూరంగా ఉండాలన్నారు. అత్య వసరమైన పనులు ఉంటేనే తప్ప బయటకి రావాలని లేనిచో ఇంటిపట్టునే ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 9052308621 కు కాల్ చేసి ప్రజలు తమ సమస్యలను తెలియజేయాలన్నారు. గ్రామ, మండల స్థాయి అధికారులు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటారని కలెక్టర్ తెలిపారు.

## వరద ప్రభావిత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

### ఎస్సైగోదారి రాజుకుమార్





**ఎల్కతుర్తి సెప్టెంబర్ 1 (ప్రజా మంటలు)** వరంగల్- కరీంనగర్ జాతీయ రహదారి 563పై న ఎల్కతుర్తి మండల కేంద్రం శివారు వద్ద రోడ్డుపై భారీగా వరద నీరు రావడం తో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నాలాకు అడ్డుగా ఓ వెంచర్ నిర్వాహకులు గోడను నిర్మించడం, జాతీయ రహదారి నిర్మాణం సమయంలో వరద నీటి ప్రవాహానికి అనుగుణంగా కల్వర్టు నిర్మించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. తహసీల్దార్ జగత్ సింగ్, ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో హిటాచీ సహాయంతో నాలాపై నిర్మించిన గోడను కూల్చేసి, వరద నీటిని మళ్లించి, వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ కాంగ్రెస్ నాయకులు ఇద్దరూ కానిస్టేబుల్ విట్టల్ రావు, కృష్ణమోహన్ , తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUG-GARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985 PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com